www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:17, మంగళవారం, 22.10. 2023



## నేడు హైదరాబాద్ కు ప్రధాని మోడీ

- ఎల్బీ స్టేడియంలో 'బీసీ ఆత్మగౌరవ సభ'కు హాజరు
- బీసీ ముఖ్యమంత్రి ప్రకటన ఉంటుందని టాక్
- కాషాయం శ్రేణుల్లో జోష్ నింపేనా?

..మిగతా 2 లో





## సీఎం రేసులో బండి సంజయ్

- అందుకే కిషన్ రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు
- చిట్ చాట్ లో మురళీధర్ రావు వ్యాఖ్యలు
- ఈటలకు అవకాశం లేదని పరోక్ష సంకేతం
- రాజగోపాల్ రెడ్డి మళ్లీ వస్తడని కామెంట్
- బీజేపీ జాతీయ నేత మురళీధర్ రావు

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ బీసీ సీఎం నినాదంతో ముందుకు వెళ్తోంది. ఈ సందర్భంగా బీసీ ముఖ్యమంత్రిగా ఎవరు రేసులో ఉన్నారనేది సీనియర్ నేత మురళీధర్ రావు వెల్లడించడం సంచలనంగా మారింది. బీసీ ముఖ్యమంత్రి రేసులో బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఉన్నారని చెప్పడం ఆసక్తికరంగా మారింది. హైదరాబాద్ లో సోమవారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర కామెంట్స్ చేశారు. బండి సంజయ్

..మిగతా 2 లో



## మోసం చేసేందుకు కాంగ్రెస్ రెడీ

### ఒక్క కాంగ్రెస్ నేతైనా జై తెలంగాణ అన్నారా?

- కరెంటు మూడు గంటలు కావాలా? 24 గంటలు కావాలా?
- ధరణి తీసేస్తే కాంగ్రెస్ నేతుల ఆగం
- ప్రజాఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

పాలమూరును నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని సీఎం కేసీఆర్ ఫైర్ అయ్యారు. సోమవారం ఇక్కడ జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. 'ఇక్కడి నుంచి ఎంతో మంది మంత్రులు ఉండె.. కానీ ఒక్క పని చేయలేదు. ఒక్కడు కూడా జై తెలంగాణ అన్న పాపాన పోలేదు. ఇపుడు మల్ల దోఖా చేసేందుకు వస్తున్నారు. మన భవిష్యత్ బాగుండాలంటే బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామ రక్ష. . కరెంటు మూడు గంటలు ఉండాల్నా.. 24 గంటలు కావాల్నా.. 24 గంటలు కావాలంటే బీఆర్ఎస్ గెలవాలె. రైతుల భూములు కాపాడాలని ధరణి తెచ్చాం. ఇపుడు ధరణిని తీసేస్తామని కాంగ్రెస్ అంటోంది. నారాయణ పేట హైదారాబాద్ తర్వాత మున్సిపాలిటీ గా ఏర్పడిన మొదటి పట్టణం. ఉమ్మడి ఏపీలో అప్పట్లో నారాయణ పేట ఎడారిని తలపిస్తుండే. కాంగ్రెస్ పాలకులే నాశనం పట్టించారు. తెలంగాణ వచ్చినంక ఒక్కొక్కటి సర్దుకుంటున్నం. ఏడెనిమిది నెలల్లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కాల్వ పనులు పూర్తి అయితయి. నారాయణపేట, కొడంగల్, మక్తల్ నియోజకవర్గాలకు నీళ్లొస్తయ్' అని కేసీఆర్ అన్నారు.

**రాహుల్ గాంధీకి ఎద్దున్నదా తెల్వనీకి...**

'జోగులాంబ తల్లి ఒక శక్తి పీఠం. అందుకే జిల్లాకు అమ్మవారి పేరు పెట్టాం. తిరుపతి వెంకట కవులను సన్మానించిన చరిత్ర గద్వాలది. గద్వాలను గబ్బు పట్టించిన గబ్బు నాయళ్లు ఎవరు? ఆ పార్టీల చరిత్ర కూడ తెలుసుకోవాలి. కృష్ణా, తుంగభద్ర నదులను ఎటు కాకుండగా ఆగం చేసిందెవరు. ఇక్కడి నాయకులు ఆంధ్ర నాయకులకు మంగళహారతులు పట్టిండ్రు. రాహుల్ గాంధీకి వ్యవసాయం గురించి తెల్వడానికి ఆయనకు ఎద్దు ఉన్నదా? వ్యవసాయం ఉన్నదా? పాత పాలమూరు జిల్లాలో పెద్ద సంఖ్యలో వాల్మీకి బోయలున్నారు. వారిని ఎస్టీల్లో కలపాలని అసెంబ్లీలో రెండు సార్లు తీర్మానం చేసి పంపినా ప్రధాని మోదీకి చీమ కుట్టినట్టు కూడా లేదు' అని కేసీఆర్ గద్వాల సభలో మండిపడ్డారు.

## రంగంలోకి సోనియమ్మ

- సీపీఎంతో పొత్తుపై రాయబారం
- ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన తమ్మినేని
- జాతీయ నేతలు ఒత్తిడితో తలొగ్గుతారా?
- రాష్ట్రంలో ఆసక్తికరంగా రాజకీయాలు

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అన్ని శక్తుల్నీ కేంద్రీకరిస్తోంది. టీడీపీతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుంది. వైఎస్సార్టీపీ, తెలంగాణ జనసమితిని పోటీలో లేకుండా చేసింది. సీపీఐని సింగిల్ సీటుకి పరిమితం చేసి, గెలిస్తే రెండు ఎమ్మెల్సీ సీట్లు ఇస్తామని సర్దిచెప్పింది. అయితే సీపీఎం మాత్రం వారి గేలానికి చిక్కలేదు. ఏకంగా 14మంది అభ్యర్థుల్ని ప్రకటించారు రాష్ట్ర పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మరో ఐదుగురితో రెండో లిస్ట్ కూడా ప్రకటిస్తామని తేల్చి చెప్పారు. ఈ దశలో ఇప్పుడు సోనియా గాంధీ సీన్ లోకి ఎంట్రీ ఇచ్చారు.

**సోనియా రాయబారాలు..**

ఇండియా కూటమిలో వామపక్షాలు కూడా భాగస్వాములుగా ఉన్నాయి. అలాంటప్పుడు తెలంగాణలో కూడా ఆ కూటమి అలాగే ఉండాలని అంటున్నారు సోనియా గాంధీ. సీపీఎం జాతీయ

..మిగతా 2 లో



## సీపీఐ.. కాంగ్రెస్ దోస్తీ కుదిరింది

## పొత్తులపై క్లారిటీ

- కొత్తగూడెం సీటు వదులుకొనేందుకు హస్తం రెడీ
- పవర్ లోకి వస్తే రెండు ఎమ్మెల్సీలు
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు కుదిరినట్లు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తెలిపారు. పొత్తులో భాగంగా కొత్తగూడెం నుంచి సీపీఐ పోటీ చేస్తుందని చెప్పారు. కొత్తగూడెంలో సీపీఐ విజయానికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు.

సోమవారం హైదరాబాద్‌లో సీపీఐ రాష్ట్ర కార్యాలయానికి రేవంత్‌రెడ్డి వెళ్లారు. అక్కడ సీపీఐ నేతలతో రేవంత్ చర్చలు జరిపారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల తర్వాత రెండు ఎమ్మెల్సీ స్థానాలను సీపీఐకి ఇస్తామన్నారు. ఈ ఎన్నికల్లో పెద్దమనసుతో సహకరించాలని సీపీఐని కోరినట్లు చెప్పారు. కాంగ్రెస్‌సీపీఐ సమన్వయం కోసం కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సీపీఎం ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించినప్పటికీ వారితో కూడా పొత్తు విషయమై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.

**కాంగ్రెస్‌కు సానుకూల పవనాలు..కూనంనేని**

కాంగ్రెస్‌కు తెలంగాణలో సానుకూల పవనాలు వీస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మునుగోడులో కేవలం బీజేపీని ఓడించడానికే బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని చెప్పారు. కేంద్రంలో నిరంకుశ పాలన ఉందని, అదే స్థాయిలో తెలంగాణలో బీఆర్ఎస్ పాలన ఉందని విమర్శించారు. సీపీఎంతో కూడా కాంగ్రెస్‌కు ఒక అవగాహన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్‌తో ఈ స్నేహం ఇలాగే కొనసాగాలని కూనంనేని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ థర్డ్ లిస్ట్ రిలీజ్

- 16 మంది అభ్యర్థుల ప్రకటన
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3 స్థానాలు పెండింగ్
- కామారెడ్డి బరిలో రేవంత్‌రెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల థర్డ్ లిస్ట్ రిలీజ్ అయింది. 16 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ హైకమాండ్ సోమవారం విడుదల చేసింది. కామారెడ్డి నుంచి రేవంత్‌రెడ్డి బరిలోకి దిగనున్నారు. బోథ్, వనపర్తి స్థానాలకు రెండో జాబితాలో ప్రకటించిన అభ్యర్థులను మార్పు చేసింది. వనపర్తిలో చిన్నారెడ్డి స్థానంలో తూడి మేఘారెడ్డి, బోథ్‌లో వెన్నెల అశోక్ స్థానంలో గజేందర్‌కు టికెట్లు కేటాయించింది. తొలి జాబితాలో 55 మంది, రెండో జాబితాలో 45 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ఖరారు చేయగా తాజాగా మరో 16 స్థానాల్లో అభ్యర్థులను ఫైనల్ చేసింది. ఇంకా 3 స్థానాలు మాత్రం పెండింగ్‌లోనే ఉండడం గమనార్హం. సూర్యాపేట, తుంగతుర్తి, మిర్యాల గూడ స్థానాల్లో అభ్యర్థులను ఇంకా ఖరారు చేయలేదు. నామినేషన్లు మరో ఐదు రోజుల్లో ముగియనున్నాయి.

..మిగతా 2 లో



## బీజేపీ బీసీ కులగణన ఎందుకు చేస్తలే?

- కులగణను అడ్డుకునేదే కాంగ్రెస్ పార్టీ
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల ప్రభుత్వమే..
- ఇందూరులో కాంగ్రెస్, బీజేపీలపై పైన కవిత ఫైర్

..మిగతా 2 లో

## జాతీయ పార్టీలతోనే దేశంలో ఐక్యత



- కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- కేసీఆర్ ప్రాంతీయ పార్టీలదే అధికారం అనడం సిగ్గుచేటు
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని ధీమా
- రాష్ట్రంలో గవర్నమెంట్ సోనియమ్మకు గిఫ్ట్ ఇద్దామని పిలుపు

..మిగతా 2 లో

# నేడు హైదరాబాద్ కు ప్రధాని మోడీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీజేపీ అగ్రనేత, భారత ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్‌కు వస్తున్నారు. మంగళవారం ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న బీసీ ఆత్మగౌరవ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ బీసీ సీఎం నినాదంతో ముందుకు వెళ్తోంది. దీంతో ఈ సభకు ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే బీసీ సీఎం ప్రకటన ఏమైనా ఉంటుందా? అని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అలాగే ప్రధాని మోడీ బీసీలకు భరోసానిచ్చేలా హామీలుంటాయని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తంచేస్తున్నాయి. కాగా ఈ సభను సక్సెస్ చేయడంపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణిళిక సిద్ధం చేసుకుంది. గ్రేటర్ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి జనాన్ని తరలించాలని చూస్తోంది. ఈమేరకు కిషన్ రెడ్డి నేతలకు దిశానిర్దేశం కూడా చేశారు. కాగా మోడీ 11వ తేదీన పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ప్రధాని మోడీ సభ మంగళవారం సాయంత్రం 5:30 గంటల నుంచి 6:30 వరకు ఉండనుంది. కాగా ప్రధాని మోడీ సాయంత్రం 5 గంటల 5 నిమిషాలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా సాయంత్రం 5:25 గంటలకు ఎల్బీ స్టేడియం వద్దకు చేరుకుంటారు. సాయంత్రం 5:30 గంటల నుంచి 6:15 వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. సభ అనంతరం 6:30 గంటలకు బేగంపేట నుంచి తిరిగి ఢిల్లీకి పయనం కానున్నారు. ఈ సభతో బీజేపీ శ్రేణుల్లో జోష్ వస్తుందా? లేదా? అనేది చూడాలి.

# కాంగ్రెస్ థర్డ్ లిస్ట్ రిలీజ్

**బరిలో నిలిచే అభ్యర్థులు వీళ్లే..**

1. చెన్నూరు వివేకానంద్
2. బోథ్ ఆడే గజేందర్
3. జుక్కల్‌తోట లక్ష్మీకాంతా రావు
4. బాన్సువాడఏనుగు రవీందర్ రెడ్డి
5. కామారెడ్డి రేవంత్ రెడ్డి
6. నిజామాబాద్ అర్బన్ మహ్మద్ షబ్బీర్ అలీ
7. కరీంనగర్‌పురుమల్ల శ్రీనివాస్
8. సిరిసిల్ల కొండం కరుణ మహేందర్ రెడ్డి
9. నారాయణఖేడ్ సురేశ్ కుమార్ షెట్కార్
10. పటాన్‌చెరునీలం మధు ముదిరాజ్
11. వనపర్తి తుడి మేఘారెడ్డి
12. డోర్నకల్‌జాటోత్ రామచంద్రు నాయక్
13. ఇల్లందుకోరం కనకయ్య
14. వైరారాందాస్ మాలోత్
15. సత్తుపల్లిమట్టా రాగమయి
16. అశ్వారావు పేట జారె ఆదినారాయణ

# బీజేపీ బీసీ కులగణన ఎందుకు చేస్తలే?

**విశాల భారతి, నిజామాబాద్:**

బీసీ కులగణన ఎందుకు చేపట్టడంలేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుందని ధ్వజమెత్తారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ ఎందుకు చేయడం లేదని, ఓబీసీ రిజర్వేషన్లను ఎందుకు సక్రమంగా అమలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దేశంలో బీసీలకు అన్యాయం జరుగుతున్న ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో బీసీ లు ఓటు బ్యాంకు అంశం పై నేతల తో చర్చించారు. ఎన్నికలు వస్తే బీసీలపై విపక్షాలకు ఎనలేని ప్రేమ చూపడం సర్వసాధారణమైందని గుర్తు చేశారు. కానీ సీఎం కేసీఆర్ కి ఎన్నికలు ముఖ్యం కాదని, భావితరాల భవిష్యత్ కోసం పనిచేశారని స్పష్టం చేశారు. బీసీలకు చేసినంత అభివృద్ధి సంక్షేమ పథకాలు, పనులు ఏ పార్టీ చేయలేదని అన్నారు. ఎన్నికలు లేనప్పుడు బీసీలపై ప్రేమ చూపించింది ఎవరో తెలంగాణ ప్రజలు ఒక్కసారి ఆలోచన చేయాలనీ సూచించారు.

**బీసీలను మభ్యపెట్టాలని సీఎం నినాదం**

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడుగా ఉన్న ఒక బీసీ వ్యక్తిని ఎందుకు తొలగించారన్నది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చే ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ అధ్యక్షుడిని తొలగించి కొత్తగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. అధికారంలోకి రాకుండానే బీసీలకు ముఖ్యమంత్రి పదవిని ఎలా అందిస్తారని ప్రశ్నించారు. బీసీలను మభ్యపెట్టమేని స్పష్టం చేశారు. మరోవైపు

గత ఎన్నికల్లో బిజెపి 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయిందని ఈ ఎన్నికల్లో డిపాజిట్లు వస్తాయా కోల్పోతుందా చూడాల్సి ఉంది.ఇక బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదమని ఉద్యమ చేశారు.

**బీసీ జన గణనను అడ్డుకున్నది కాంగ్రెస్సే**

రాష్ట్రంలో బీసీల జనగణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయని పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇటువంటి పార్టీ వచ్చి బీసీ డిక్లరేషన్ చేస్తే, ప్రజలు నమ్మగలరా, డిక్లరేషన్తో కాంగ్రెస్ చేసిన కడిగేసుకుంటే పోయే పాపమా అని తెలిపారు. తెలంగాణ బీసీలు చైతన్యం కలిగిన వారు అని, కచ్చితంగా సీఎం కేసీఆర్ కే అండగా నిలబడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

2004లోనే బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యతో ను తీసుకొని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ వినతి పత్రం అందించారని, 20 ఏళ్లు గడిచినా కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ తరఫున షబ్బీర్ అలీ పోటీ చేయడంపై స్పందిస్తూ... కామారెడ్డి లో చెల్లని రూపాయి నిజామాబాద్ ఎలా చెల్లుతుందన్నది ప్రజలు ఆలోచించాలని కోరారు. కామారెడ్డి నుంచి పారిపోయి వచ్చిన వ్యక్తిని నిజామాబాద్ లో ఆదరిద్దామా అన్నదానిపై ప్రజలు ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. షబ్బీర్ అలీ గతంలో గంప గోవర్ధన్ చేతిలో నాలుగు సార్లు ఓడిపోయారని, ఇప్పుడు గణేష్ గుప్త చేతిలో మరోసారి ఓడిపోతారని అన్నారు. అంతకుమించి షబ్బీర్ అలీతో అయ్యేది ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరన్నది చింతించాల్సిన అవసరం తమకు లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, ఏ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంగంలోకి సోనియమ్మ

**విశాల భారతి, నిజామాబాద్:**

ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో ఆమె నేరుగా ఫోన్ లో మాట్లాడారు. తెలంగాణలో కూడా తమతో కలసి నడవాలని, సహకరించాలని కోరారు. దీంతో సీతారాం ఏచూరి, రాష్ట్ర నాయకత్వానికి ఫోన్ చేసి మాట్లాడారు. కానీ కాంగ్రెస్ తో కలసి నడవలేమని తేల్చి చెప్పారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం. వాస్తవానికి సీపీఎం 10 స్థానాలు కోరింది. కాంగ్రెస్ కుదరదనడంతో కనీసం రెండు స్థానాలు కావాలని పట్టుబట్టింది సీపీఎం. మిర్యాలగూడ, వైరా స్థానాలు సీపీఎంకి కేటాయించాలని కోరారు నేతలు. కానీ కాంగ్రెస్ ఒక్క స్థానంతోనే సరిపెట్టుకోవాలని చెప్పింది. ఈ ఆఫర్ నచ్చని తమ్మినేని వీరభద్రం చివరి నిమిషం వరకు వేచి చూశారు. ఆ తర్వాత ఏకంగా 14 మందితో లిస్ట్ రిలీజ్ చేశారు.

**దింపుడు కళ్లెం ఆశలు..**

సీపీఎం అభ్యర్థులను ప్రకటించినా కూడా కాంగ్రెస్ పార్టీ ఇంకా బుజ్జగింపు ధోరణిలోనే ఉంది. ఒక్క సీటిస్తాం, గెలిచిన తర్వాత రెండు ఎమ్మెల్సీలిస్తామనే ప్రతిపాదన సీపీఎం ముందు ఉంచారు. దీనికి ఆ పార్టీ ఒప్పుకుంటే కాంగ్రెస్ ప్లాన్ వర్కవుట్ అయినట్టు. లేకపోతే సీపీఎం అభ్యర్థులు బరిలో దిగిన చోట కాంగ్రెస్ కి అనవసర ఇబ్బందులు తప్పవు. ప్రభుత్వ వ్యతిరేక ఓటూ కూడా చీలక తప్పదు.

# సీఎం రేసులో బండి సంజయ్

**మొదటిపేజీ తరువాయి**

సీఎం రేసులో ఉన్నాడు కాబట్టే అధ్యక్ష పదవి నుంచి ఆయను తొలగించారని, సీఎం రేసులో కిషన్ రెడ్డి లేడు కాబట్టే ఆయనకి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చి, పోటీ నుంచి కూడా తప్పించారని ఆయన చెప్పారు. అంతే కాకుండా తాము తెలంగాణలో అధిఆరంలోకి వస్తున్నట్లు ఆయన ధీమా వ్యక్తంచేశారు. కాగా బీజేపీలోకి రాజగోపాల్ రెడ్డి మళ్ళీ వస్తారని, రావొద్దని ఎవరైనా కోరుకుంటున్నారా? అని తిరిగి మీడియాను ప్రశ్నించడం గమనార్హం.

# జాతీయ పార్టీలతోనే దేశంలో ఐక్యత

- **కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**
- **కేసీఆర్ ప్రాంతీయ పార్టీలదే అధికారం అనడం సిగ్గుచేటు**
- **వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీదే అధికారమని ధీమా**
- **రాష్ట్రంలో గవర్నమెంట్‌సోనియమ్మకు గిఫ్ట్‌ఇద్దామని పిలుపు**

**విశాల భారతి, నల్గొండ:**



జాతీయ పార్టీలతోనే దేశం ఐక్యంగా ఉంటుందని కాంగ్రెస్‌పార్టీ స్టార్‌క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ, నల్గొండ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాల్లో చిన్న (ప్రాంతీయ) పార్టీలే అధికారంలోకి వస్తాయని బీఆర్ఎస్ చీఫ్, సీఎం కేసీఆర్ అనడం సిగ్గుచేటు అంటూ కోమటిరెడ్డి ఘాటుగా విమర్శించారు. నల్గొండ ఎన్నికల ప్రచారంలో ఉన్న వెంకట్‌రెడ్డి సోమవారం నల్గొండలో మీడియాతో మాట్లాడారు. 'జాతీయ పార్టీ అని చెప్పుకుంటూ చిన్న పార్టీలే అధికారంలోకి వస్తాయని, సీఎం కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఫైర్‌అయ్యారు. చిన్న పార్టీలు గెలిచి ప్రధాని నరేంద్ర మోడీకి సపోర్ట్ చేసి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ సంపదను అంబానీ, ఆదానీలకు దోచిపెడుతోందని విమర్శించారు. ప్రధాని మోదీ అందరి అకౌంట్లలో రూ.15 లక్షలు, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పాడని, పదేండ్ల నుంచి ఇంతవరకు ఎవరి అకౌంట్‌లోనూ పైసా వేయలేదు, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.

కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని జోస్యం చెప్పారు. ప్రగతి భవన్ ఖాళీ చేయాల్సి వస్తుందన్న ఆందోళనతో కేసీఆర్ నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ అని చెప్పి మహారాష్ట్రలో పనికిమాలిన నాయకులను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారన్నారు. వారిని ప్రగతి భవన్ తీసుకువచ్చి బిర్యానీలు మేపి పంపారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని పక్కదారి పట్టించడానికి కేసీఆర్ కొత్త నాటకం ఆడుతున్నాడని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా రుణమాఫీ చేయడం లేదని, తెలంగాణ కోసం ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మత్యాగాలు చూసి చలించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్‌ను గిఫ్ట్‌గా ఇద్దామని కోమటిరెడ్డి కామెంట్స్ చేశారు.

**నేడు కోమటిరెడ్డి నామినేషన్..**

**– భారీగా తరలిరావాలని పార్టీ శ్రేణులకు పిలుపు**

**విశాల భారతి, నల్గొండ:**

తెలంగాణ ముద్దు బిడ్డ , ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్షకు దిగిన ఉద్యమ కారుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం కాంగ్రెస్ నల్గొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది తరలి రావాలని ఆయన అభిమానులకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజకీయాల్లో 25 ఏండ్లుగా కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తనదైన ముద్ర వేసుకున్నారు. కావున నామినేషన్ ర్యాలీలో పాల్గొని, తిరుగులేని నాయకుడికి సైన్యంగా దండుగా కదులుదామని ఈ సందర్భంగా కాంగ్రెస్‌నాయకులు పిలుపునిచ్చారు.



# ప్రజాశాంతి పార్టీ తొలి జాబితా విడుదల

- **12 మంది అభ్యర్థులను ప్రకటించిన కేఏ పాల్**
- **పోటీ చేయొద్దని రెండు పార్టీల నేతలు బెదిరిస్తున్నారని కామెంట్**

**విశాల భారతి, హైదరాబాద్:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తాము కూడా పోటీలో ఉన్నామంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ ప్రకటించారు. ఆ పార్టీ పోటీ చేయబోయే 12 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. 12 మందితో కూడిన ఫస్ట్‌లిస్ట్‌రిలీజ్‌చేశారు. ప్రజాశాంతి పార్టీ నుంచి పోటీ చేయకుండా.. రెండు పార్టీల నేతలు బెదిరింపులకు దిగుతున్నారని, కేసులుపెట్టి ఇబ్బందులు పెడుతున్నారని కేఏ పాల్ ఆరోపించారు. అయినా తగ్గేది లేదని స్పష్టం చేశారు.

1. చెన్నూరు - మొయ్య రాంబాబు
2. జుక్కల్ - (ఎస్సీ) కర్రోల్ల మోహన్
3. రామగుండం - బంగారు కనకరాజు
4. వేములవాడ -అజ్మీరా రమేశ్‌బాబు
5. నర్సాపురం - సిరిపురం బాబు
6. జహీరాబాద్ - బేగరి దశరథ్
7. గజ్వేల్ - పాండు
8. ఉప్పల్ - కందూరు అనిల్ కుమార్
9. యాకుత్పురా - సిల్లివేరు నరేశ్
10. కల్వకుర్తి -కట్టా జంగయ్య
11. నకిరేకల్ - కదిర కిరణ్‌కుమార్
12. మధిర - కొప్పుల శ్రీనివాస్ రావు

# రేవంత్, ఈటల రెండు చోట్ల పోటీ చేయడం కామెడీ

- **పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్టు ఉంది**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** బోధన్‌లో బీఆర్ఎస్ బీసీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. "అలనాటి కాలంలో తండాలు, గ్రామాలు అభివృద్ధికి దూరం. కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోంది. కేసీఆర్ హయాంలో సబ్బండ వర్గాలకు న్యాయం చేశారు. నిధులు నియామకాల కోసం అన్నిట్లో న్యాయం జరిగింది. ఉమ్మడి జిల్లాలో గత పాలకులు 19 స్కూళ్లు కడితే 65 కట్టింది కేసీఆర్. కేసీఆర్ రెండు చోట్ల విజయం సాధిస్తారు. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్ రెండు చోట్ల పోటీ చేయడం హాస్యాస్పదం. వాళ్ళను చూస్తే పులిని చూసి నక్క వాత పెట్టుకుంటున్నట్లుంది. ఇద్దరికీ మిగిలేది వాతలే. ఎన్నికల్లో ఓడిపోయే వ్యక్తి సుదర్శన్ రెడ్డి.. ఎన్నికలప్పుడు మాత్రమే వస్తారు. అలాంటి వ్యక్తికి ఓటు వేస్తే ఉపయోగం ఉండదు. ప్రధాని బీసీల కోసం రావడం కాదు.. అభివృద్ధికి పాటు పడాలి." ఎమ్మెల్సీ కవిత సూచించారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే..



- **గోవా సీఎం ప్రమోద్ పాండురంగ సావంత్**
- **రక్తం చిందకుండా చత్తీస్ గఢ్, జార్ఖండ్ ఏర్పాటు**
- **స్వరాష్ట్రంలో హామీలు విస్మరించారు**
- **తెలంగాణకు డబుల్ ఇంజిన్ అవసరముంది**

**విశాల భారతి, హైదరాబాద్:**

రాష్ట్రం కోసం 1200 మంది ప్రాణాలు కోల్పోయారని, ఆ బలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీయేనని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ విమర్శలు చేశారు. అదే బీజేపీ రక్తం చిందకుండా చత్తీస్ గఢ్, జార్ఖండ్ ఏర్పాటుచేసిందని ఆయన గుర్తుచేశారు. 1200 మంది బలిదానాలపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అవినీతి, కమీషన్ల పార్టీ అని ఆగ్రమం వ్యక్తంచేశారు. సోమాజిగూడలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నీళ్లు, నిధులు, నియామకాలను అందించడంలో రాష్ట్ర సర్కార్ ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. ఒక్క పరీక్ష కూడా నిర్వంచలేని అసమర్థ ప్రభుత్వమని, బీఆర్ఎస్ సర్కారు అవినీతిమయమైందని గోవా సీఎం ఆరోపణలుఏ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని, నాణేనికి బొమ్మ, బొరుసులాంటివని ప్రమోద్ పాండురంగ సావంత్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నాయని, కలిసి పని చేశాయని ఆయన ఫైరయ్యారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరముందని ఆయన వెల్లడించారు. డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే ఉత్తరాది రాష్ట్రాలు అభివృద్ధి చెందాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పసుపు బోర్డు, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం ఇచ్చిందని, జాతీయ రహదారులను అభివృద్ధి చేసిందని ఆయన మోడీ పాలనను కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్ లైన్ బీజేపీ అధికారంలోకి వస్తే నెరవేరుస్తుందని, బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కోరారు.





# రష్మికకు అండగా నిలిచిన ఎమ్మెల్సీ కవిత

- **మార్ఫింగ్ వీడియోపై తీవ్ర ఆందోళన**
- **సైబర్‌ముప్పు నుంచి స్త్రీలను రక్షించాలని డిమాండ్**
- **ఎక్స్‌వేదికగా కేంద్రం పెద్దలకు విజ్ఞప్తి**

**విశాల భారతి, హైదరాబాద్:** స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా డీప్ ఫేక్ వీడియోపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. సోషల్ మీడియాలో అత్యంత సులువుగా వ్యాప్తి చెందుతున్న మానిప్యులేషన్స్‌కు ఇదొక తీవ్ర హెచ్చరిక లాంటిదంటూ రష్మిక ఫేక్ వీడిమోపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ ముప్పు నుంచి మహిళలకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్సీ కోరారు. తగిన చర్యల రూపకల్పన కోసం పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. సైబర్ ముప్పు నుంచి మహిళలను కాపాడాల్సిన తక్షణ అవసరం ఉందని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవాలని కవిత కోరారు. రక్షణా చర్యలను సమగ్రంగా రూపొందించడం కోసం ప్రత్యేకంగా పార్లమెంటరీ స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, మరో కేంద్ర మంత్రికి రాజీవ్ చంద్రశేఖర్‌కి ఎక్స్ వేదికగా కవిత విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అంశాలపై సుదీర్ఘ ప్రసంగాలు కాకుండా కాంక్రీట్ చర్యలు కావాలంటూ కేంద్ర ప్రభుత్వంపై చురకలు వేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ. డీప్ ఫేక్ వీడియో విషయంలో తనకు అండగా నిలిచిన ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలిపింది రష్మిక. కవిత ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తూ 'థ్యాంక్స్ మేడమ్' అని తెలిపింది.

కాగా రష్మికకు సంబంధించిన ఈ అభ్యంతరకరమైన ఫేక్‌వీడియో సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతోంది. ఇప్పటికే బిగ్ బీ అమితాబ్ బచ్చన్, కేంద్ర ఐటీ శాఖ మంత్రితో పాటు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నకిలీ వీడియోలపై తక్షణమే చర్యలు చేపట్టాలంటూ నెటిజన్లు కూడా కోరుతున్నారు. ఇక రష్మిక కూడా ఈ మార్ఫింగ్ వీడియోపై భావోద్వేగానికి గురైంది. 'సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న డీప్‌ఫేక్ వీడియో గురించి మాట్లాడడం చాలా బాధాకరంగా ఉంది. ఇలాంటి సంఘటనలు కేవలం నాకు మాత్రమే కాకుండా, టెక్నాలజీ మిస్ యూజ్ కారణంగా బాధపడే వారందరినీ ఇబ్బంది పెడుతున్నాయి. ఈ రోజు నాకు మద్దతుగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు చెబుతున్నాను. ఒకవేళ నేను స్కూల్ లేదా కాలేజీ వయసులో ఉన్న సమయంలో ఇలాంటి సంఘటన జరిగి ఉంటే ఎలా ఎదుర్కొనేదాన్ని అనే ఊహకు కూడా రావడం లేదు. ఇలాంటి సంఘటనల పట్ల అందరిలో అవగాహన పెంచాల్సి అవసరం ఉంది' అని తన ఆవేదనకు అక్షర రూప మిచ్చింది రష్మిక. అలాగే ఈ విషయంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపింది.

# బిఆర్ఎస్ లో చేరిన బిజెపి,కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మేడ్చల్ ,విశాలభారతి:** సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీ ల నుండి వలసలు భారీగా పెరిగుతున్నాయని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలం రావలకోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ మహేందర్ ముదిరాజ్, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలకు వలసలు బాగా పెరుగుతున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందాయని, అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని మూడోసారి కెసిఆర్ సీఎం కావడం పక్కా అని జోష్యం చెప్పారు. పార్టీలో చేరిన యువకులు నాయకులు రాబోయే ఎన్నికల్లో కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో నేను చేసిన అభివృద్ధి ఏ ఎమ్మెల్యే చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, చక్రధర్ రెడ్డి, మల్లేష్, శ్రీకాంత్, బాలకృష్ణ, నాగభూషణం, మహేష్, రవీందర్, ప్రవీణ్, ప్రశాంత్, లక్ష్మణ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


మంగళవారం,
07.11. 2023
హైదరాబాద్





# నకిరేకల్‌లో నిజమైన పులి వచ్చింది

- కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- 'చిరుమర్తి' నమ్మక ద్రోహం ఎంతో బాధించింది..
- ఆకాశం, భూమి ఒక్కటైనా లింగయ్య గెలవడు
- వీరేశంను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు
- కోమటిరెడ్డి బ్రదర్స్‌వదిలిన బాణాన్ని అన్న 'వేముల'

**రామన్నపేట, విశాల భారతి:** 'నకిరేకల్ లో ఒక దొంగ పులి పోయి.. నిజమైన పులి వచ్చింది' అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి నకిరేకల్‌కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశంతో కలిసి హాజరయ్యారు. ముందుగా రాజ గోపాల్ రెడ్డి నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి బీఫామ్ ను వేముల వీరేశంకు అందజేశారు. అనంతరం మండల బీఆర్ఎస్ నాయకులు వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన బీఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, రామ న్నపేట జడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్నాథం, నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, కార్యకర్తలకు రాజగోపాల్‌రెడ్డి 'హస్తం' కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నమ్మక ద్రోహం చేసిన చిరుమర్తి లింగయ్య గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అనుకుంటున్నా నని చెప్పారు. లింగయ్య బాస్ లు కేసీఆర్, కేటీఆర్ లకు మునుగోడులో మూడు చెరువుల నీళ్లు తాగించానని ఫైర్ అయ్యారు. రామన్నపేట మండలంలోనే కాంగ్రెస్ పార్టీకి దాదాపు 10 వేలకు మించి మెజారిటీ వస్తుం దని రాజగోపాల్‌రెడ్డి ఆశా భావం వ్యక్తం చేశారు. 'చిరుమర్తి' మాకు నమ్మకద్రోహం, మమ్ముల్ని మోసం చేయడం వల్ల ఇంకో వ్యక్తికి సాయం చేయాలన్నా ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆయనకు ఏం అన్యాయం చేశాం..చిన్నప్పటి నుంచి మా వెంట ఉన్నాడని..ఆయనకు సాయం చేయడమే.. మేము చేసిన పాపమా? అని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఓడిపోతున్నాననే భయంతో.. అసహనం తో.. లింగయ్య నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని అన్నారు. ఇప్పుడు భూమి, ఆకాశం ఒకటైన కూడా నకిరేకల్ లో 'చిరుమర్తి' గెలవరని చెప్పారు. మంత్రి జగదీశ్‌రెడ్డి .. కేటీఆర్.. కేసీఆర్ వస్తారా.. రమ్మను ఎవరొచ్చినా నకిరేకల్ లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తా మని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా రాజగోపాల్ రెడ్డికి పదవి లేకపోయినా.. పవర్ ఫుల్‌మనిషి అని తెలిసిపోయిందన్నారు. ఈ సారి నకి రేకల్ నియోజకవర్గ ప్రజలు ధర్మం వైపు ఉంటారా...? న్యాయం వైపు ఉంటారా...? మోసం చేసిన లింగయ్య వైపు ఉంటారా? ఆలోచించాలని కోరారు. రాజకీయం



గా ఎదుర్కోలేక అమ్ముడుపోయానని తనను బద్నామ్ చేస్తున్నారని రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు.


అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ.. కోమటి రెడ్డి బ్రదర్స్ ను టీఆర్ఎస్‌పార్టీలో ఉన్నప్పుడు దూరం నుంచి చూశానని, కాంగ్రెస్ లోకి వచ్చాక దగ్గర నుంచి చూస్తున్నానన్నారు. కష్టాలలో ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునేవాళ్లే కోమటిరెడ్డి బ్రదర్స్ అని వీరేశం అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే కా ర్యకర్తల్లో ఎమోషనల్ ఫీలింగ్స్ ఉంటాయని వీరేశం అన్నారు. ఎందుకంటే వాళ్లు ప్రజల మనుషులు అని, తాను కోమటిరెడ్డి బ్రదర్స్ వదిలిన బాణాన్ని అన్నారు. వారు కొత్త, పాతని తేడా లేకుండా అందర్నీ కలుపు కుని పోతానని మాట ఇస్తున్నానని వీరేశం అన్నారు. ఇక్కడ రాజన్న... అక్కడ వెంకన్న ఉన్నాడు.. ఇద్దరి నాయకత్వంలో సంతోషంగా ముందుకు వెళ్లామని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. '20 ఏండ్లు పెంచి పెద్దచే సి మూడుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి, రెండుసార్లు ఎమ్మెల్యేను చేసిన ఇంత గొప్ప వ్యక్తుల గురించి మా ట్లాడడానికి బీఆర్ఎస్‌అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు నోరెలా వస్తుందో అర్థం కావడం లేదన్నారు. ఆయన ఆత్మపరిశీలన చేసుకోవాలని, కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విమర్శిస్తే సూర్యుడు మీద ఉమ్మి వేసినట్లే... అన్నారు. పి చ్చిలేసిన కుక్క వలే లింగయ్య మొరుగుతున్నాడని విమ ర్శించారు. కార్యకర్తలు ముందుగా రాజగోపాల్‌రెడ్డి, వీరేశంను గజమాలతో సత్కరించారు. అనంతరం రామన్నపేట పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు.

# ఆదిలాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

**ముగ్గురు కీలక నేతల గుడ్ బై**

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిత్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్య దర్శి గంద్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, ఆదిలాబాద్ జిల్లా బీసీ సెల్ అధ్య క్షుడు అంబకంటి అశోక్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. ఆదిలాబాద్ మండల అధ్యక్షులు సంజయ్ దూబె మాజీ ఎంపీటీసీ లు మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు మైనార్టీ సెల్ సేవాదళ్ పలువురు రాజీనామా చేశారు. ఇటీవలే అమెరికా నుండి కొత్తగా వచ్చిన ఎన్ఆర్ఐ, ఆర్ఎస్ఎ స్ భావజాలం ఉన్న కంది శ్రీనివాస్ రెడ్డికి ఆదిలాబాద్ కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడారు. ముగ్గురు సీనియర్లతో సంజీవ రెడ్డి ఇండిపెండెంట్ గా కాంగ్రెస్ రెబల్ అభ్య ర్థిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. తనకు డబ్బులు ఉన్నాయని అహంకారంతో కాంగ్రెస్ అభ్యర్థి ఓటుకు 10,000 ఇస్తామని ప్రచారం చేస్తున్నారని మండిప డ్డారు. హైకమాండ్ సైతం తమకు అన్యాయం చేసింద న్నారు. పార్టీలో కొత్త అధ్యక్షుడు వచ్చిన తర్వాత డబ్బు లకే ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని కనీసం ఐదేళ్లు కూడా పార్టీలో పనిచేయని వారికి టికెట్లు ఇచ్చి కార్యకర్తల గొంతు కోశారన్నారు. రేవంత్ రెడ్డి తమను





ఉంటే ఉండండి పోతే పోనీ అని అన్న అహంకారంతో వ్యవహరిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తాము మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నామన్నా రు. డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పని చేశామని ఈ రోజు రాజీనామా చేస్తున్న అని చెప్పడానికి నోరు కూడా రావడం లేదని భావోద్వేగానికి గురయ్యారు. తన జీవితం మొత్తం పార్టీకి అంకితం చేస్తే పార్టీ తమని కాదని ఇతరులకు టికెట్ ఇచ్చిందన్నారు. 20 ఏళ్ల అనుబంధాన్ని తెంచు కోవాల్సి వస్తుందని కన్నీరు పెట్టుకున్నారు.

**అటు మంచిర్యాల జిల్లాలోని ఇదే పరిస్థితి**

చెన్నూర్ టికెట్ ను ఆశించి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి బోడ జనార్ధన్ సైతం పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ వివేక్ కు టికెట్టు ఇస్తున్నట్లు ఖరారు చేయడంపై ఆయన పార్టీని వీడారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి పంపించారు. బోడ జనార్ధన్ ఈ నెల 7న మందమర్రి లో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎ స్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.

బోథ్ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీలో ఇరుకులు ఎదురవుతున్నాయి. పార్టీ కోసం కష్టపడిన వారిని కాకుండా మంచిర్యాల జిల్లాలో ఉండే వెన్నెల అశోక్ కు టికెట్ ఇవ్వడంపై స్థానిక కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు ఎవరు కూడా ఆ మద్దతు ఇవ్వమని ప్రకటించారు. వారంతా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని సంప్రదించి బోథ్ టికెట్ స్థా నికులకు ఇవ్వాలని చెప్పడంతో ఆయనకు బీఫామ్ కూడా ఇవ్వలేదని, దీంతో అక్కడ అభ్యర్థి మార్చే అవకా శాలు ఉన్నాయన్నట్లుగా వినిపిస్తోంది. ఈ విషయంపై ఆదివాసి సంఘాలు తుడుందెబ్బ నాయకులు మండిప డ్డారు. బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వెన్నెల అశోక్ కు టికెట్టు ఇచ్చి మళ్లీ ఆ అభ్యర్థిని మార్చి ఇతరులకు టికెట్ ఇస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించా రు. ఒకవేళ అలాంటి గతి జరిగితే కాంగ్రెస్ కు పుట్టగ తులు ఉండవని హెచ్చరించారు.



## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు

**ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.**

**తొర్రూర్,విశాలభారతి:** తొర్రూర్ మండలం లోని చీక టాయపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను చీకటయపాలెం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దుండి వీరన్న ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బొడ్రాయి వద్ద కొబ్బరికా యలు కొట్టి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ప్రారంభించినారు.అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షులు దుండి వీరన్న మాట్లాడుతూ, 6 గ్యారంటీలను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్ధులు కావాలన్నారు. మన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన అనుమాండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల ధనుంజయ్, మహిళా అధ్యక్షురాలు వేల్పుగొండ శోభ, ఉపాధ్యక్షురాలు బొలగాని ఊర్మిళ, యూత్ అధ్యక్షులు గజ్జి మహేష్,యూత్ ప్రధాన కార్యదర్శి కొండ అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుగొండ చిన్న వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి రామచంద్రయ్య, వెలికట్టె యాకయ్య, పసుపులేటి సోమయ్య, తండ రవి, ఓరుగంటి వెంకన్న,తండ యాకయ్య, పొడి శెట్టి మల్లయ్య,వెంకటరత్నం,మురళి,ఐలయ్య,మహేంద ర్,ముత్తయ్య, నిమ్మల ఐలయ్య, లతీఫ్, ఇమ్ములు, చంటి మురళి తదితరులు పాల్గొన్నారు.



## బహుజన జెండా ఎగుర వేస్తాం

- సంపదను దాచుకోవడానికి ఒకరు,
- దోచుకోవడానికి ఒకరు పోటీ
- బీఎస్పీ చెన్నూరు అభ్యర్థి డాక్టర్ దాసారపు శ్రీనివాస్

**మందమర్రి టౌన్, విశాలభారతి:** చెన్నూర్ నియో జకవర్గానికి గత పాలకులు చేసింది ఏమీ లేదని, సంపదను దాచుకోవడానికి ఒకరు,
దోచుకోవడానికి ఒకరు వస్తున్నారని, జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇక్కడి ప్రజల, నిరుద్యోగుల, కార్మికుల, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఈ ప్రాంత బిడ్డగా తనను ఆదరించాల్సిందిగా బిఎస్పి చెన్నూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దాసారపు శ్రీనివాస్ కోరారు. సోమవారం పట్టణంలోని బిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గం గత పాలకులు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఒకరు తమ ఆస్తులను రక్షించుకోవడానికి అధికారం కోసం గడ్డం వివేక్ కాంగ్రెస్ నుండి పోటీ చేస్తుండగా, మరొకరు నియోజకవర్గ సంపదను దోచుకెళ్లి కేసీఆర్, కేటీఆర్ లకు కట్టబెట్టేందుకు ఎమ్మెల్యే బాల్క సుమన్ బిఆర్ఎస్ నుండి పోటీ చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహా సంకల్పంతో మీకు సేవ చేయ డానికి వచ్చానని, ఓటును అమ్ముకోవద్దని, నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఇంచార్జ్ జాగిరి రాజేష్, జిల్లా అధ్యక్షుడు ఎంవి గుణ, ఉపాధ్యక్షులు సందీప్ రెడ్డి, విజయ్, జోనల్ మహిళా కన్వీనర్లు అర్చన, భవానీ, జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు తుంగపిండి రమేష్, నాయకులు మాంతయ్య, సారయ్య, రాజు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ తనకు ఎదురులేదనుకుంటున్నడు..

- రాష్ట్రానికి తానే ఓనర్ లా వ్యవహరిస్తున్నడు
- కర్రు కాల్చి వాత పెడతరని అర్థం కావాలి
- గజ్వేల్ లో 30 వేల కుటుంబాలు రోడ్డునపడ్డయ్
- కేసీఆర్ కు కాలం చెల్లిందన్న ఈటల రాజేందర్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు రాష్ట్రంలో ఎదురులేదనుకున్నారని, రాష్ట్రానికి తానే ఓనర్ లా వ్యవహరిస్తున్నారని, హింసించినా, దబాయించినా మౌనంగా భరించారిని, కానీ సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెడతారనే విషయాన్ని ముఖ్యమంత్రి మర్చిపోయారని హుజురా బాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సోమవారం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ద ప్రెస్ లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు ఎదురులేదని అనుకున్నారని చురకలం టించారు. మాటలకు, చేతలకు పొంతన లేని నాడు తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను బండకేసి కొడతారని, ఈ విషయం కేసీఆర్ కు అర్థం కావాలని పేర్కొన్నారు. ఇప్పుడు కేసీఆర్ అహంకారం తగ్గి ప్రజల వైపు, భూమి వైపు చూస్తున్నారని ఎద్దేవాచేశారు. తనకు అపార అనుభవం ఉందని, అన్నీ తనకు తెలుసని, ఈ సర్వే లేంటనే కేసీఆర్ కు ఇప్పుడు కాళ్ళ కింద భూమి కది లిపోతోందని సెటైర్లు వేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు కాలం చెల్లిందని, మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తున్నారని ఈటల వ్యాఖ్యానించారు. రాష్ట్రం వచ్చాక పురోగతే లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.74 వేల కోట్ల అప్పును, రూ.5.5 లక్షల కోట్లు చేశారని ఈటల ఫైరయ్యారు. చౌరస్తాలో బిచ్చం ఎత్తుకునే బిడ్డ సైతం రూ.1.25 లక్ష అప్పుతో పుడుతోందన్నారు. జీడీపీ కంటే 25 శాతం ఎక్కువ అప్పు చేశారని రాజేందర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పుల ఊబిలో రాష్ట్రం కూరుకుపో యిందని ధ్వజమెత్తారు. తెలంగాణ ధనికి రాష్ట్రమైతే.. డబుల్ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు, బిల్లులు, పెన్షన్ నెలనెలా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. నియామకాల విషయంలో.. రాష్ట్రం వచ్చినప్పుడు 1.96 లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉండవని మోసం చేశారని గుర్తుచే శారు. కానీ కేసీఆర్ వల్ల వారితో పాటు 30 లక్షల యువత ఇబ్బందులు పడుతోందన్నారు. కోచింగ్ తీసుకుంటూ అర్థాకలితో గడుపుతున్నారని ఈటల ఆవేదన వ్యక్తంచేశారు. పరీక్షలు నిర్వహించినా 17 పేపర్లు లీక్ అయ్యాయని ధ్వజమెత్తారు. గంట చక్ర పాణి హయాంలో లీకులు లేవని, నిబద్ధత కలిగిన వారు తప్పిదాలు జరగవని చెప్పారు. తన మెదడు కరగబోసి కడుతున్నానని, సూపర్ ఇంజినీర్ అని, మానవ అద్భుతమని, కాంక్రీట్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అని కాళేశ్వరం గురించి గొప్పలు చెప్పారని, కానీ ప్రాజెక్టు కుంగిపోవడంతో దానిపై నోరు కూడా మెదపడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. దళి తులకు మూడు ఎకరాలు ఇవ్వకపోగా ఎన్నో ఏళ్ల కింద ఇచ్చిన ప్రభుత్వ పరమైన, దేవాలయ భూములు లా క్కుంటున్నారని ఈటల ఆరోపణలు చేశారు. గజ్వేల్ లో దాదాపు 30 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన పేర్కొన్నారు. వారంతా కేసీఆర్ బాధితుల సంఘానికి తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారని ఈటల చెప్పారు.

బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని పుకార్లు వస్తున్నాయని, ఒక్కటే అయితే గజ్వేల్ లో తానెందుకు పోటీ చేస్తాన ని ఈటల స్పష్టంచేశారు. హంగ్ ఏర్పడితే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటవుతాయి తప్పితే కాంగ్రెస్, బీజేపీ పొత్తు ఉంటుందా? అని ప్రశ్నించారు. బీజేపీ మాత్రమే కేసీఆర్ ను నివరించగలదని ధీమా వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు బీసీ ముఖ్యమంత్రి లేరని, 52 శాతం జనాభా ఉన్నా కానీ అధికారం అందని ద్రాక్షగా మారిందన్నారు. అందుకే బీజేపీ బీసీ బిడ్డను సీఎం చేస్తానని ప్రకటిస్తే.. రాహుల్ గాంధీ విమర్శిస్తున్నారని ఫైరయ్యారు. ఈటల నిప్పు కణమని, ఉద్యమ కెరటమని, ఈటల వల్ల బీజేపీ గ్రాఫ్ పెరిగిందా తగ్గిందా బేరీజు వేసుకోవాలని ఆయన చెప్పారు. తాను వేలిముద్ర మంత్రిని కానని, ప్రజలు కట్టే పన్నులు ఎంతో తెలుసన్నారు. కేసీఆర్ ప్ర జలకు తెలియకుండా రెండు నెలలకు ఒకసారి వచ్చే కరెంటు బిల్లును నెలకే ఇచ్చి ప్రజలను ముంచుతారని విమర్శలు చేశారు. గజ్వేల్, హుజూరాబాద్ తనకు రెండు కళ్ళు అని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ఉన్నం తకాలం కేసీఆర్ కుటుంబీకులే ముఖ్యమంత్రి పదవి చేపడతారని ఈటల తెలిపారు. కాంగ్రెస్ లో ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ ముఖ్యమంత్రి కాలేరన్నారు. జనసేన పొత్తు అవసరమని పార్టీ భావించి పొత్తు పెట్టుకున్నట్లు చెప్పారు. బీజేపీకి బలం లేని దగ్గర జనసేనకు టికెట్లు ఇస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 61 సీట్లకు పైగా స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

## రాష్ట్రంలో ఉగ్రవాదుల మూలాలు

- మజ్లిస్ అండదండలతో పెరుగుతున్నరు
- పీఎఫ్ఐతో లింకులు బయటపడ్డాయ్
- సీఎం రాష్ట్రాన్ని కాంట్రాక్టర్లకు అమ్ముకున్నడు
- బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్ చార్జి ప్రకాశ్ జవదేకర్
- ఎంఐఎం ఒత్తిడితో సర్కార్ పనిచేస్తోంది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**విశాల భారతి, హైదరాబాద్:** తెలంగాణలో టెర్రరిజం మూలాలు ఉన్నాయని, మజ్లిస్ అండదండలతో టెర్ర రిస్టులు ఎదుగుతున్నారని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్ చార్జీ ప్రకాశ్ జవదేకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమాజిగూడలో ఆయన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చార్జ్ షీట్ కమిటీ చైర్మన్ మురళీధర్ రావుతో కలిసి సోమవారం చార్జ్ షీట్ రిలీజ్ చేశారు. అనంతరం ప్రకాశ్ జవదేకర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని ఆయన వి మర్శలు చేశారు. ఇలాంటి సర్కార్ దేశంలోనే లేదని ఘాటుగా స్పందించారు. సీఎం రాష్ట్రాన్ని కాంట్రాక్టర్ల కు అమ్ముకున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, అడ్డుకునేందుకు ఆటంకవా దులు ఉన్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ పాలసీల వల్ల డ్రగ్స్, లిక్కర్, టెర్రరిజం విపరీతంగా పెరిగిపోతోందని ఆయన మండిపడ్డారు. టెర్రరిజం మూలాలు తెలంగాణలో ఉన్నాయని, రాష్ట్రం సేఫ్ గా లేదని ఆయన పేర్కొన్నారు. వారంతా మజ్లీస్ అండ దండలతో పెరుగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్లీపర్ సెల్స్ లాగా వారు పెరుగుతున్నారని పేర్కొన్నారు. గతంలో పీఎఫ్ఐ తో లింకులు ఇక్కడ బయటపడ్డాయని, పలువురిని ఎన్ఐఏ అరెస్ట్ కూడా చేసిందని జవదేకర్ గుర్తుచేశారు.

అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం ఒత్తిడితో పని చేస్తోందని విమర్శలు చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో పోలీసులు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రా ష్ట్రంలో పోలీసుల స్థితి చాలా మెరుగ్గా ఉండేదని ఆయన తెలిపారు. కానీ ఇప్పుడు పోలీసు వ్యవస్థను రాజకీయం చేసేశారని, నచ్చిన వారికి అందలమెక్కిస్తున్నారని, ఏమైనా అంటే బదిలీలు చేస్తామని బెదిరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.




## రాజకీయ లబ్ధి కోసమే సుధీర్ రెడ్డి హామీలు

- గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదు
- ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామరంగారెడ్డి ఫైర్

**విశాల భారతి, ఎల్బీనగర్:**
ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫతుల్ల గూడలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాయమాటలు చెప్పి, గతంలో ఇచ్చిన హామీలలో ఒకటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఫతుల్ల గూడలో 9 వందల మంది ఇండ్ల పట్టాలు రాని బాధితులు ఉంటే, ఎమ్మెల్యే తన వర్గానికి చెందిన వారికే పట్టాలు ఇచ్చారని ఆరోపిం చారు. రాజకీయ లబ్ధి కోసమే సుధీర్ రెడ్డి మళ్లీ గెలిపి స్తే పట్టాలు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్

మంగళవారం,
07.11. 2023
హైదరాబాద్

# కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మొద్దు

- కాంగ్రెసును నమ్మితే నట్టేట మునిగినట్టే
- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



**జఫర్ గడ్ విశాల భారతి :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయాలనీ ప్రయత్నం చేస్తున్నారని అందుకు ప్రజలు నమ్మరదని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని ఓబులాపూర్,తండా,తమ్మడపల్లి (జి), తిమ్మాపూర్, హిమ్మత్ నగర్, సూరారం, తీగారం గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నేతలు మరో మారు మోసపూరిత ప్రకటనలతో వస్తున్నారని వారిని నిలదీయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు, రైతులకు 24 గంటల కరెంటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అందిస్తున్నారా అని ప్రశ్నించారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల ఒక బహిరంగ సభలో రైతులకు ఐదు గంటల కరెంటు ఇస్తున్నట్లు స్పష్టంగా చెప్పారన్నారు. గత ప్రభుత్వాల పాలనలో కరెంటు కష్టాలు పడ్డామని నేడు సీఎం కేసీఆర్ పాలనలో ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో కేసిఆర్ నాయకత్వాన్ని బలపరచి మూడోసారి ముఖ్య మంత్రిని చేయాలన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రైతుబంధు ఆసరా పెన్షన్లు ప్రతి మహిళకు 3000 ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. తిడుగు గ్రామ ప్రజల కోరిక మేరకు గెలిచిన వెంటనేఫంక్షన్ హాల్ను మంజూరు చేస్తానని తెలిపారు. నిజాయితీగా పని చేశానని తనకు మరొకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్లో కుమ్ములాటలు దోచుకున్నది దాచుకుంటారని ఆరోపించారు. అందరికీ అందుబాటులో ఉంటున్న ఏ ఆపద వచ్చిన నేను మీకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా మేనిఫెస్టో ఉందని ప్రజలకు వివరించారు. కేసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని అన్నారు. అనంతరం ఇతర పార్టీల కార్యకర్తలు కడియం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మా రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, ఎంపీపీ సుదర్శన్,జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి,కడియం పౌండేషన్ సభ్యులు,జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్లు గార్లపాటి నిరజా రెడ్డి, పద్మ అశోక్, పొన్నాల జ్యోతి నాగరాజు, తాటికాయల అశోక్, శ్రీనివాస్, జయపాల్ రెడ్డి, అనిత సుధాకర్ బాబు, సొంటి రెడ్డి సంపత్ రెడ్డి, గాదెపాక సువర్ణ అయోధ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ తాటికాయల వరుణ్, ఎంపీటీసీలు లచ్చమ్మ సోమిరెడ్డి,దేవేందర్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్,రాజు,నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# బిఎంపి అభ్యర్థి ప్రకాష్ రాథోడ్

**మొదటి నామినేషన్ దాఖలు**

**నారాయణఖేడ్, విశాలభారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం అసెంబ్లీ బిఎంపి అభ్యర్థి ప్రకాష్ రాథోడ్ నారాయణఖేడ్ పట్టణంలో సోమవారం అభిమానుల మధ్య మొదటి ఎమ్మెల్యే నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ళతో అభిమానుల కేరింతలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్డిఓ ఆఫీస్ లో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మద్దతు అనూహ్యంగా రోజురోజుకీ బిఎంపి పార్టీపై పెరుగుతుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఎంపి అభ్యర్థికి మంచం గుర్తు పైన ఓటేసి ఘన విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో బిఎంపి నాయకులు దాసు రామ్ నాయక్ బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలోకి భారీ చేరికలు

**బాల్కొండ,విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో మోర్తాడ్ మండలం తక్కూరి వాడ సంఘం సభ్యులు,పలు యువజన సంఘాల యువకులు,ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లు దయానంద్,ప్రమోద్,భీమ్‌గల్ పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ గాడి రాజేశ్వర్ రావు,భీమ్‌గల్ మండలం కారేపల్లి,రహత్ నగర్,గంగరాయి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నాయకులు, మహిళలు,యువకులు,వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన వడ్డెర కాలనీ యువకులు బిజెపి అభ్యర్థి అన్నపూర్ణమ్మ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.పార్టీలో చేరినా వారికి ఆమె కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఏలేటి అన్నపూర్ణమ్మని భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,భీమ్‌గల్ మండల అధ్యక్షులు ములిగే మహిపాల్, పట్టణ అధ్యక్షులు నర్సయ్య,కమ్మర్ పల్లి అధ్యక్షులు సంజీవ్,మోర్తాడ్ అధ్యక్షులు నరేష్, ఏర్గట్ల అధ్యక్షులు నారాయణ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేసిఆర్ గల్ఫ్ కార్మికుల కోసం ఎన్నారై పాలసీ హామీ విస్మరించారు

**ఏలేటి అన్నపూర్ణమ్మ**

**బాల్కొండ,విశాలభారతి:** గత ఎన్నికల సమయంలో కేసిఆర్ గల్ఫ్ కార్మికుల కోసం ఎన్నారై పాలసీ తెస్తానని హామీ ఇచ్చి విస్మరించాడని బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మెండోరా మండలం సోన్ పేట్,నెహ్రూ నగర్,కోడిచర్ల గ్రామాలలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్ రెడ్డి,అతని సోదరుడు గంజాయిని పెంచి పోషించి యువత జీవితాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.ఎన్నికలలో ప్రజలను ప్రలోభపెట్టేందుకు మహిళలకు చీరలు, కుక్కర్లను బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు పంచుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో మన సోదరులు గల్ఫ్ దేశాలు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బిజెపిని నియోజకవర్గంలో గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. బిజెపిని గెలిపిస్తే తప్పకుండ గల్ఫ్ బాధితులను ఆదుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బాల్కొండలో ఈసారి బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం సోన్ పేట్ గ్రామానికి చెందిన క్రికెట్ స్టార్ట్స్ యూత్ యువకులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,మండల అధ్యక్షుడు నడిపి సాయన్న,నవీన్, ప్రభాకర్,వేల్పూర్ మోహన్,అన్వేష్ బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు

**బాల్కొండ,విశాలభారతి:** సీఎం కేసీఆర్ జనరంజక పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో నిజామాబాద్ కాంగ్రెస్ జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నీరడి భాగ్య బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరినా వారిలో భీమ్‌గల్ కాంగ్రెస్ నాయకుడు కర్నే చిన్న గంగయ్య మాజీ వార్డు మెంబర్,బిజెపి నుండి చెక్కల నర్సింగ్ మాజీ విలేజ్ కమిటీ మెంబర్,లింబాద్రి,అరవింద్ తదితరులు పార్టీలో చేరారు.



# ఖేడ్ రూపు రేఖలు మరుస్తా,అవకాశం ఇవ్వండి

**బిజెపి అభ్యర్థి సంగప్ప**

**నారాయణఖేడ్ ,విశాలభారతి:** కేంద్రం నిధులతో రాష్ట్రంలో సీఎం కేసీఆర్ జల్సా చేస్తున్నాడని ఖేడ్ బీజేపీ పార్టీ అభ్యర్థి జెనవాడే సంగప్ప అన్నారు. సోమవారం సొంత మండలమైన కంగ్టిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిద్దేశ్వరఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం షురూ చేశారు. అయన సమక్షంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో సంగప్ప సమక్షంలో బీజేపీ పార్టీలో చేశారు. వారికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో ఖేడ్ లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు ఖేడ్ ను డవలప్ మెంట్ చేయకుండా దగా చేశాయన్నారు. మారుమూల ప్రాంతం నుండి పేద బిడ్డగా మీ గడపకు వస్తున్నాన్ని ఆశీర్వదించాలని సంగప్ప ఓటర్లను అభ్యర్థించారు. సిద్దేశ్వరుడి ఆశీస్సులతో ఖేడ్ లో సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నమన్నారు.బీఆర్ఎస్ పార్టీ అవినీతి, అరాచకాలకు కేరాఫ్ గా మారిందన్నారు. ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అయన హామీ ఇచ్చారు. మామ అల్లుడ్లు ఖేడ్ ప్రజలకు అబద్దాల హామీలు ఇస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమైనయని సంగప్ప ప్రశ్నించారు. కౌలాస్ నాలా నీళ్లు తెచ్చి ఖేడ్ ప్రజల కాళ్లు కడుగుతానని చెప్పి మోసం చేశారన్నారు. బీజేపీ అధికారంలోకి రాంగానే కౌలాస్ నాలా నీళ్లు తెచ్చి ఖేడ్ ను సస్యాసమలం చేస్తానని హామీ ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమమే దెయ్యంగా, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని సంగప్ప పేర్కొన్నారు. ప్రచారం లో సంగప్ప వెంట పంతులు నాయక్, బిజెపి జిల్లా కార్యదర్శి నగేష్, రజినీకాంత్, సచిన్, చందర్, సాయిరాం,సంజు పాటిల్, సంతు రెడ్డి, బాపురెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానె వరి పంటకు బోనస్

**బాల్కొండ,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులు పండించే వరి పంటకు ప్రతీ క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భీమ్‌గల్ మండలం పల్లికొండ, బాచన్ పల్లి,పిప్రీ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ఉచితంగా గృహ విద్యుత్ అవసరాలకు ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ అందిస్తామని తెలిపారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి అవినీతి ధన దాహంతో ప్రజలను పట్టిపీడిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బాల్కొండ నియోజకవర్గంలో బానిస సంకెళ్ల నుండి విముక్తి లభిస్తుందని మంత్రికి బాల్కొండ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని,మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు. రైతుకు పెట్టుబడి సాయం రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15వేల రూపాయలు అందిస్తామని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు అందిస్తామని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పింఛను 4వేల రూపాయలు అందిస్తామని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం మరియు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల సాయం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అందిస్తామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామని వందల కోట్ల రూపాయల అవినీతిని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ ప్రభుత్వం చేసిందని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బాల్కొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా పిరమిడ్ ధ్యాన గురువు జన్మదిన వేడుకలు

**బాల్కొండ,విశాలభారతి:** పిఎస్ఎస్ఎం వ్యవస్థాపకులు పిరమిడ్ ధ్యాన గురువు బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రీజీ జన్మదిన వేడుకలను భీమ్‌గల్ మండలం బడా భీంగల్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బడా భీంగల్ కు చెందిన ఓరగంటి రాజు,హంస దంపతులు,నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయికృష్ణారెడ్డి, నల్ల గంగా రెడ్డి,బొడ్డు దయానంద్, మిట్టపల్లి గంగా రెడ్డి,పడగల్ శ్రీనివాస్,మైలారం రాజు, చెప్పాల గణేష్,ధ్యాన బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీనివాసులు కు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సి.ఏ. ఏరియా అవార్డు

**శాలిగౌరారం విశాలభారతి:** శాలిగౌరారం మండల లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు గాను ఇంటర్నషనల్ డిస్టిక్ 320 ఈ, ఇసామి గ్యాట్ అవార్డు ను అందుకున్నారు. హైదరాబాద్ లోని కొంపల్లి లో జరిగిన లయన్స్ క్లబ్ గ్యాట్ సమావేశం లో ఇంటర్నషనల్ పి.ఐ.డి. ఆర్. సునీల్ కుమార్, ఇంటర్నషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు,320 ఎం డి చైర్పర్సన్ తీగల మోహన్ రావు, చేతుల మీదుగా శ్రీనివాసులు అవార్డు అందుకున్నారు.20222023 సంవత్సరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా ఉండి పలు స్వచ్ఛంద సేవలతో పాటు,ఆరోగ్య శిబిరాలు,మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, డెడ్ బాడీ ఫ్రీజర్, సిమెంట్ బెంచీల ఏర్పాటు చేయడం క్లబ్ లో సభ్యులను పెంచడం ఎంతో కృషి చేసి అందరి మన్ననలు పొందిన బుడిగె శ్రీనివాసులు కు ఇంటర్నేషనల్ ఏరియా అవార్డు దక్కింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు, పలువురు అభినదించారు.

ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు మారం వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు దునుక వెంకన్న, చామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, కోశాధికారి గుండ్ల రామ్మూర్తి సభ్యులు ఉన్నారు.



# జిల్లాలో అధికారులను బదిలీ చేయాలి

**బిజెవైఎమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు**

సూర్యాపేట విశాలభారతి: జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలంటే జిల్లాలో సుదీర్ఘ కాలం నుండి పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని బిజెవైఎమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. సూర్యాపేట మున్సిపల్ కమీషనర్, మెప్మా పిడి, డి ఆర్ డి ఎ పిడిలతో పాటు పలువురు అధికారులను బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్ కు బిజెపి తరపున ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. సోమవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పలువురు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయని, అటువంటి వారిని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్య రెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ కర్నాటి కిషన్, నూతన పట్టణ అధ్యక్షులు కోటగిరి రాధాకృష్ణ, చల్లమల్ల నర్సింహ్మా, పల్స మల్సూర్, కౌన్సిలర్ కట్కూరి కార్తిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయ్యాలి

**ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ**

**చేవెళ్ల, విశాలభారతి:** చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి, ఎన్కె పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే తమ లక్ష్యమంటూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గాలి విస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామేనా భీమ్ భరత్ భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని పార్టీ నాయకులు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ తరుపున చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ సభ్యులు, ఇంటింటి ప్రచారంలో నిర్వహించారు. ఈర్లపల్లి, ఎన్కెపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించి పరిస్థితులు మారాయని చెప్పారు. సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో వ్యతిరేకంగా గాలి వీస్తోందని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చర్చించుకున్నారు, ఈ మార్పుకు అనుగుణంగా ప్రజలు కూడా మారాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. చేతి గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పభుత్వం అధికారంలోకి రాగానే పక్కా అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో పనులు జరగడం లేదని, మోసపూరిత మాటలు చెప్పడం బీఆర్ఎస్కు అలవాటు అయిందని మండిపడ్డారు. ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే ప్రజలు ఎన్నికల సమయంలో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ సభ్యులు, చైర్మన్లు, చేవెళ్ల సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ మహాసభ కరపత్రాలు విడుదల

**దేవరుప్పుల విశాల భారతి:**మండలం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చిన్నమాడూరు గ్రామంలో హైదరాబాదులో నవంబర్ 11న జరిగే విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి సందెన రవీందర్ మాదిగ. దేవరపలమండల అధ్యక్షుడు పడమటి ఇంటి నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు మండల పాలడుగు యాదగిరి నరసయ్య మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.



## సౌభాగ్యలక్ష్మి పథకంతో పేద మహిళలకు భరోసా

- భవిష్యత్ భద్రత బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి ఇంటింటి ప్రచారం

**సూర్యాపేట విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సౌభాగ్యలక్ష్మి పథకం పేద మహిళలకు భరోసానిస్తుందని సూర్యాపేట బిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునీత జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 2వ వార్డు కోమటి కుంటలో ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సౌబాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల రూ.3000 ఇవ్వనున్నట్లు తెలిపారు. భవిష్యత్ భద్రత బీఆర్ఎస్‌తోనే సాధ్యం అన్న సునిత జగదీష్ రెడ్డి,బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ బడుగు,బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారికి ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడాలన్నారు.మంత్రి జగదీష్ రెడ్డి గారి పాలనలో సాధించిన ప్రగతి విప్లవం వల్ల నియోజకవర్గంలోని గ్రామాలకు గుండె ధైర్యం వచ్చిందన్నారు. సూర్యాపేట నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఈనెల 30న మీ అమూల్య ఓటు ను కారు గుర్తుకు వేసి మరోసారి ఆశీర్వదించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.



## సీఎం సభను ఏర్పాట్లను పరిశీలించిన సిపి రేమారాజేశ్వరి

**బెల్లంపల్లి,విశాలభారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సీఎం సభ ఏర్పాట్లను సోమవారం రామగుండం కమిషనర్ రెమా రాజేశ్వరి పరిశీలించారు. ఈనెల 8న ఎన్నికల ప్రచారంలో భాగంగా బెల్లంపల్లిలోని తిలక్ గ్రౌండ్ లో సీఎం సభను ఏర్పాటు చేశారు. సీఎం సభకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం ఆమె బెల్లంపల్లి లో పర్యటించారు. తిలక్ గ్రౌండ్ లో జరుగుతున్న సభ ఏర్పాట్లకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సీపీ స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. సీఎం సభకు తగిన భద్రత ఏర్పాట్ల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సందర్భంగా స్థానిక ఈ పోలీసుభద్రత ఏర్పాట్ల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఈ సందర్భంగా స్థానిక పోలీసు అధికారులతో మాట్లాడారు. భద్రత ఏర్పాట్లు అత్యంత కఠినంగా ఉండాలని ఆమె సూచించారు. సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన సీపీ రేమా రాజేశ్వరి వెంట మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్నాథ్ కేకన్, బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య, బెల్లంపల్లి ఏఆర్ ఏసిపి సుందర్ రావు, మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి, జైపూర్ ఏసీపీ మోహన్ పాల్గొన్నారు



## పైళ్ల శేఖర్ రెడ్డి గెలవాలని పాదయాత్ర

**భువనగిరి విశాల భారతి:** మండలంలోని జక్క రాఘవరెడ్డి గారి ఆధ్వర్యంలో మంగళవారం పైళ్ల శేఖర్ రెడ్డి మూడవసారి భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలవాలని నాగిరెడ్డిపల్లి గ్రామం నుండి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు గ్రామ యువకులతో కలిసి పాదయాత్రగా బయలుదేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి, పైళ్ల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, చందుపట్ల మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగానీ వెంకట్ గౌడ్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, మధు, దేవేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఓటే బౌష్యత్తుని నిర్ణయిస్తది

- అభ్యర్థిని ఎన్నుకోవడంలో ప్రజలు స్పష్టత కలిగి ఉండాలి
- ప్రజా సంఘాల జేఏసీ భద్రాచలం నియోజకవర్గం

భద్రాచలం విశాల భారతి: అంబేద్కర్ సెంటర్లో ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశం జేఏసీ ప్రోగ్రాం ఆర్గనైజర్ కనకం శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెఏసి అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సుధాకర్ రావు అర్థ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భద్రాచలం డివిజన్లో ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని ఈసారి ఎన్నికల్లో మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు భద్రాచలం డివిజన్లో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక వీధిన పడుతున్నారని వీళ్ళందరికీ న్యాయం చేసే విధంగా గెలిచే ఎమ్మెల్యే పాటుపడాలని వారన్నారు రైతులు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పైన సమగ్రమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచించి ప్రజల యొక్క క్షేమాన్ని కోరే అభ్యర్థిని ఎన్నుకోవాలని వారన్నారు ఈ నియోజకవర్గ సమస్యల పైన నిర్దిష్టంగా అసెంబ్లీలో కొట్లాడే అభ్యర్థికి ఓటేస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుద్దని వారు తెలిపారు ఎన్నికలు అయ్యేంతవరకు ప్రజాసంఘాల జేఏసీ ప్రజల పక్షాన నిలబడిమంచి అభ్యర్థిని ఎన్నుకునే దాంట్లో తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కోకిల గాంధీ శ్రీదరగడ్డ శేఖర్ బొక్క పున్నయ్య గాడిద రాఘవులు కనకం రాంప్రసాద్ పెట్టం రాజు పూస శ్రీను కొమ్ము శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో 12.5 లక్షల విలువగల గంజాయి సీజ్

- కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్| నందు కేసు
- అంతరాష్ట్ర సరిహద్దు రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ లో స్వాధీనం
- పిల్లల అలవాట్లని తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి.
- రాహుల్ హెగ్డే సూర్యాపేట జిల్లా ఎస్పి



**సూర్యాపేట విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ఆంధ్ర బార్డర్ రామాపురం చెక్ పోస్ట్ వద్ద పోలీసు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ నెల 5వ తేదీన తెల్లవారు జామున విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వస్తున్న వైజాగ్ కు చెందిన ట్రావెలింగ్ బస్ ను తనిఖీ చేయడం జరిగినదని, ఈ తనిఖీల్లో అనుమానస్పదంగా ఉన్న ట్రావెలింగ్ బ్యాగ్స్ ను గుర్తించి వాటిని తనిఖీ చేయగా అందులో రూ.12.5 లక్షల విలువ గల 50 కేజీ ల గంజాయి గుర్తించి సీజ్ చేయడం జరిగినదని, మహారాష్ట్ర రాష్టానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద 30 వేల నగదు, 3 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే తెలిపారు. సోమవారం కేసు వివరాలను జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నందు ఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు. జిల్లాలోని కోదాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాపురం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేపట్టిన సందర్భంలో ఆంధ్రా నుంచి హైదరాబాద్ వెళుతున్న ప్రైవేట్ బస్సు నంబర్ PY 04A 2544లో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఒక పురుషుడు ఇద్దరు మహిళలను అదుపులకు తీసుకొని విచారించడం జరిగిందని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన పండ్లు అమ్మే రాయగడ్ జిల్లా నివాసి అవదేశ్ చంద్రశేఖర్ వర్మ, అదే ప్రాంతానికి చెందిన గృహిణులు శైల ప్రదీప్ దండకర్, సారిక విలాస్ మోహితె లను అరెస్టు చేశామని చెప్పారు. వారి వద్ద నుండి మొత్తం 50 కేజీల గంజాయి 30 వేల రూపాయల నగదు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈనెల మూడో తేదీన చంద్రశేఖర్ వర్మ సారిక విలాస్ లు మహారాష్ట్ర నుండి రైలులో విశాఖపట్నం వెళ్లి శివారు ప్రాంతాల్లో గంజాయి అమ్ముతున్న వారి నుంచి 50 కేజీల గంజాయిని లక్ష రూపాయలకు కొని 12 ప్యాకులుగా చేయించి నాలుగు లగేజ్ బ్యాగులలో సర్దుకుని విశాఖపట్నం నుండి బిఎంసిసి ట్రావెల్స్ బస్సులో హైదరాబాద్ వెళ్లి అక్కడ నుండి మహారాష్ట్రకు వెళ్లి ఎక్కువ ధరకు గంజాయిని అమ్ముకొని లాభపడాలనే ఉద్దేశంతో ఈ చర్యకు ఉపక్రమించారని వెల్లడించారు. అయితే రామాపురం క్రాస్ రోడ్ లో నల్లబండగూడెం వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని చెప్పారు. గంజాయి అక్రమ రవాణా పై కఠినంగా చర్యలు తీసుకుంటున్నామని, విస్తృతంగా పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్నామని,తేలికగా సంపాదనకు అలవాటు పడి కేసులపాలై జీవితాలను బలి చేసుకోద్దు అని ఎస్పి కోరినారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, గంజాయి వినియోగం పై స్పెషల్ డ్రైవ్ లు చేపట్టినాము అని తెలిపినారు. పిల్లల అలవాట్లను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని , ఎవరైనా గంజాయి వినియోగానికి అలవాటు పడితే సమాచారం ఇవ్వండని, కౌన్సిలింగ్ నిర్వహించి అలవాటు నుండి సాధారణ వ్యక్తుల మార్చడానికి కృషి చేస్తామని అన్నారు. గంజాయిని, అక్రమ రవాణా దారులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన కోదాడ డిఎస్పి బి. ప్రకాష్, కోదాడ రూరల్ సిఐ డి. రామకృష్ణారెడ్డి, రూరల్ ఎస్సై సాయి ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ ఎస్కే. అబ్దుల్ సమద్ ను ఎస్పీ అభినందించారు.

## మీ కడుపున పుట్టిన బిడ్డగా మీ ముందుకు వస్తున్నా

- ఆశీర్వదించి బహుజన వాదాన్ని గెలిపించండి
- మహిళా సహకార సంఘం మహాసభలో పాల్గొన్న వట్టే జానయ్య యాదవ్



**సూర్యాపేట విశాలభారతి:** నీ కడుపున పుట్టిన బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని ప్రతి ఒక్క తల్లి ఆశీర్వదించాలని బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కుడ కుడ గ్రామ పరిధిలోని మ్యాక్స్ ఆఫీస్ కార్యాలయంలో నిర్వహించిన అంత్యోదయ మహిళ పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం ప్రతినిధుల మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు కలిసి పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ ,ప్రస్తుత ప్రభుత్వం వలన అప్పుల తెలంగాణగా మారిందని అన్నారు. పావలా వడ్డీ పేరుతో మహిళా సంఘాలను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. పావలా వడ్డీ రుణాలు మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇంటి నుంచి ఇచ్చేవి కావని, మనం పన్ను రూపంలో చెల్లిస్తే వచ్చే ఆదాయం నుంచి బ్యాంకులు మహిళలకు రుణాలు ఇస్తున్నాయని అన్నారు. మహిళలు చైతన్యవంతులని గ్రహించి ప్రభుత్వం ఏర్పాటు అయితే 3000 రూపాయలు ఇస్తామని మోసపూరిత మాటలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు మహిళలు నమ్మవద్దని రానున్న ఎన్నికల్లో మంత్రి జగదీశ్వర్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 46 జీవో ద్వారా నల్గొండ జిల్లా యువత ఉద్యోగాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాత్రం కనీసం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు..ఇంటికొక ఉద్యోగం పేరుతో గతంలో మోసం చేశారని, అదే ఇంటికొక ఉద్యోగం ఉంటే 2000 రూపాయల పింఛన్ అవసరం లేదని తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉద్యోగాన్ని త్యాగం చేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం బీఎస్పీ పార్టీలో చేరారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## బాధితుడికి రూ. 10 వేల ఆర్థికసాయం

**తొర్రూర్ రూరల్ విశాల భారతి:** మండల పరిధిలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన బాల సారయ్యకు నడుము దెబ్బ తాకడంతో అనారోగ్యానికి గురి కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఫ్యామిలీ ట్రస్టు ద్వారా బాధితునికి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు రవి నాయక్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, గ్రామ నాయకులు మంద నరేందర్ రెడ్డి, దీ కొండ ప్రభాకర్, నోముల ప్రభాకర్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు బంగారి రమేష్, ఉపాధ్యక్షుడు ఉడుతా వెంకన్న, ఎండి జాఫర్, బుచ్చిబాబు, మధు, గిద్దె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా షైక్ వాజీద్

**భువనగిరి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా షైక్ వాజీద్ గారిని జిల్లా సేవ దళ్ జిల్లా చీఫ్ ఆర్గనైజేషన్ సామల రవీంద్ర నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలో పితానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వాజీద్ మాట్లాడు తు నా పదవి కీ సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ గారికి పొత్నాక్ ప్రమోద్ కుమార్ తాంగ్గెళ్ల పల్లి రవి కుమార్ బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## నామినేషన్ దాఖలు చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తివిశాలభారతి:** నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుపాలకుర్తి సోమేశ్వర స్వామిని దర్శించుకుని మళ్లీ బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని పూజలు నిర్వహించారు. అనంతరం వారు స్థానిక మండల రెవెన్యూ ఆఫీసర్ కు మొదటి నామినేషన్ సెట్ ను అందజేశారు. వారి వెంట రైతు సమితి అధ్యక్షులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, పెద్దవంగర మండల పార్టీ అధ్యక్షులు ఈదురు అయిలయ్య, గాంధీ నాయక్ తదితరులు ఉన్నారు.

## తుంగతుర్తి గడ్డమీద హ్యాట్రిక్ విజయం గాదరిదే

**కిషోర్ కుమార్ ను మూడోసారి ప్రజలు ఆశీర్వదించడం ఖాయం**



**నూతనకల్ విశాల భారతి:** 9సంవత్సరాల్లో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ను మూడోసారి ఈ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించడం ఖాయమని పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న అన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత పాలకుల నిర్లక్ష్యం వలన తుంగతుర్తి ప్రాంతం విద్యా వైద్యం రవాణా వ్యవసాయ రంగంలో వెనుకబాడమే కాకుండా కక్షలు తో ఈ ప్రాంతం రక్తపు టేరులను పరించిన చరిత్ర గత ప్రభుత్వాలదని అన్నారు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికై తుంగతుర్తి నియోజకవర్గం లో రవాణా పరంగా నకిరేకల్ నుండి తానంచర్ల నేషనల్ హైవే తోపాటు అనేక రోడ్లతో పాటు గ్రామాలలో సిసి రోడ్డును వేయించి. అనేక బిర్జిలను చెక్ డాం లను నిర్మించడమే కాకుండా వైద్యరంగంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి తీసుకురావడంతో పాటు ప్రతి గ్రామంలో పల్లె దావకానాలు ఏర్పాటు చేశారన్నారు విద్యాపరంగా బీసీ గురుకులాలు మైనార్టీ గురుకులాలు ఎస్సీ గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాల మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేశారన్నారు బీడు బద్ద భూముల్లో కరువు ప్రాంతంగా ఉన్న తుంగతుర్తికి కాలేశ్వరం జలాలు తీసుకొచ్చి రెండు పంటలు సాగునీరు అందించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత గాదర్ కిషోర్ కుమార్ కే దక్కుతుందని అన్నారు నియోజకవర్గం అనేక రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి యువ నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ తుంగతుర్తి ప్రాంత ప్రజలు మరోమారు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని తుంగతుర్తిని అభివృద్ధి చేసింది నిజం కాబట్టి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించడం ఖాయమని అన్నారు.



## బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి ఉష పరామర్శ

**పాలకుర్తి విశాల భారతి:** మండలంలోని మల్లంపల్లి గ్రామంలో బెల్లపూరి రాములు (65) అనారోగ్య కారణంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి, ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉష పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మృతుడి కుటుంబానికి చేయూత అందిస్తామని అన్నారు. ఉషా దయాకర్ వెంట జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పార్టీ గ్రామ అధ్యక్షుడు పోషాల వెంకన్న, గ్రామ ఉపసర్పంచ్ తంగెళ్లపల్లి యాకయ్య, బీఆర్ఎస్ నాయకులు గర్వందుల మల్లేష్, సానిక మల్లేష్, దయ్యాల అనిల్, బెల్లపూరి ప్రభాకర్, నకిర్త చిన్న అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీకు కష్టకాలంలో తోడున్నది నేను

- రూ.వేల కోట్ల పనులతో రాష్ట్రంలో పాలకుర్తిని ముందు వరుసలో ఉంచా
- ఈ సారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని బంగారు పాలకుర్తిగా తీర్చిదిద్దుతా
- మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి విశాల భారతి:** ప్రజలకు కష్టకాలంలో అండగా ఉన్న తనను మరోసారి గెలిపించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్థానిక ప్రజలను కోరారు. సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ కి తన మొదటి సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటిసారి పాలకుర్తిలో నిలబడ్డప్పుడు కాంగ్రెస్ గాలి ఉన్నా తనను గెలిపించారని తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్నా రెండోసారి కూడా గెలిపించారని అన్నారు. ఇక గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున నిలబడితే భారీ మెజారిటీతో గెలిపించారని చెప్పారు. గత 15 ఏళ్లుగా పాలకుర్తి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని అన్నారు. ఈ క్రమంలోనే పాలకుర్తిని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని అన్నారు. కేసీఆర్ సహకారంతో పాలకుర్తి ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచా నన్న మంత్రి పాలకుర్తిలో యాభై పడకల ఆసుపత్రిని మంజూరు చేయించానని చెప్పారు. రాష్ట్రంలోనే అత్యధిక డబుల్ బెడ్రూం ఇండ్లను నియోజకవర్గంలో కట్టించానని, కొన్ని గ్రామాల్లో స్థలం లేకపోతే సొంత ఖర్చులతో స్థలాన్ని కొని ఇండ్లు కట్టించి ఇచ్చానని అన్నారు. పాలకుర్తి, బమ్మెర, వల్మిడిలను కలిపి టూరిజం హబ్ గా తీర్చిదిద్దానని అన్నారు. రూ.1000 కోట్లతో నియోజకవర్గంలో రోడ్లు వేయించానని, ప్రతి గ్రామాన్ని కడిగిన ముత్యంలా తయారు చేశానని చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో ఎవరెవరో పోటీకి వస్తుంటారని, కానీ తాను చేసిన సేవలను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో మూడోసారి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, ఈ సారి తనను గెలిపిస్తే పాలకుర్తిని బంగారు పాలకుర్తిగా మారుస్తానని అన్నారు. తన కోసం 24 రోజులు కష్టపడితే వచ్చే ఐదేళ్లు తమ కోసం పని చేస్తానని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. తనను గెలిపిస్తే ప్రతి గ్రామం నుంచి 100 మందికి పైగా యువతీ యువకులకు ట్రైనింగ్ ఇప్పించి ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రంలో , పాలకుర్తిలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 10న మరోసారి నామినేషన్ వేస్తున్నానని, ఈ కార్యక్రమానికి హరీష్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ దయాకర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తదితరులు హాజరు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి ఎర్రబెల్లి పిలుపునిచ్చారు.



## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**దేవరుప్పుల విశాల భారతి :**మండలం గొల్లపల్లి గ్రామం పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు. తీగల వెంకన్న గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వలసలు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గొల్లపల్లి BRS పార్టీ ఉప సర్పంచ్. తీగల యాకన్న గారు. తీగల రామచంద్రు. తీగల వీర స్వామి. గొడిశాల సోమయ్య. బట్ట ప్రకాష్. దూదిమెట్ల భయ్యాలు. తీగల వెంకన్న.ఈ కార్యక్రమంలో దయ్యాల వెంకటేష్. బట్ట అబ్బయ్య. తీగల అంజయ్య.. వంగాల మల్లయ్య.. గొల్లపల్లి సోషల్ మీడియా కన్వీనర్. కడారి అంజయ్య దేవరుప్పుల టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డిరాజుల ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**నూతనకల్ విశాల భారతి:** ఈనెల 8వ తారీఖున చిల్పకుంట్ల గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ కోరారు. సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఎనిమిదో తారీకు జరిగే ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలంతా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ కనికటి వెంకన్న, ఎంపీపీ బురెడ్డి కళావతి సంజీవ రెడ్డి. వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ , మార్కెట్ కమిటి డైరెక్టర్ గాజుల తిరుమల, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య గౌడ్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తుల విజయకుమార్ అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు మండల నాయకులు బాణాల సత్యనారాయణ రెడ్డి మండల నాయకులు పులుసు వెంకన్న గౌడ్.అధ్యక్షులు పులుసు లింగమల్లయ్య, కార్యదర్శి బత్తుల సురేష్ గ్రంథాలయ చైర్మన్ మట్టపల్లి గంగయ్య, యాదవ్. బి ఆర్ ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు బద్దం ప్రశాంత్ రెడ్డి. బి ఆర్ మండల నాయకులు . బత్తుల గురవయ్య బత్తుల వెంకన్న బత్తుల గాంధీ రామసాని మల్లారెడ్డి బత్తుల రామచంద్ర సుంకిరెడ్డి ఉప్పల్ రెడ్డి కొంత కృష్ణారెడ్డి. తొట్ల రామకోటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటలో కారు హవా

- దూసుకెళ్తున్న గులాబీ దళం
- జనంలోనే బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి
- అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి వలసల వెల్లువ
- తాజాగాఆత్మకూర్ ,సూర్యాపేట మండలాల్లో జోరుగా చేరికలు

**సూర్యాపేటవిశాలభారతి:** బీఆర్ఎస్ హవా కొనసాగుతున్నది. సూర్యాపేట నియోజకవర్గంలో కారు దూకుడుమీదున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తుండగా, గులాబీ దళం ఊరూర, వాడ వాడల కలియదిరుగుతున్నది. జనంతో మమేకమవుతూ ముందుకుసాగుతుండగా, అటు పదేండ్ల ప్రగతిని చూసి పార్టీలోకి వివిధ పార్టీల నుంచి వలసల వెల్లువ కొనసాగుతున్నది. వివిధ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, కారుకే జైకొడుతుండగా, పార్టీలో ఫుల్ జోష్ కనిపిస్తున్నది. తాజాగా ఆత్మకూరు మండలం తుమ్మల పెన్ పహాడ్ కు చెందిన బీజేపీ నాయకులు లక్ష్మణ్, లింగ రాజు, ఎల్లయ్య, ఏడు కొండలు, సాయి కృష్ణ, మధుసూదన్ ల తో పాటు గాంధీనగర్ కు చెందిన మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు బీఆర్ఎస్ లో రాత్రి సూర్యాపేట లోని 43 వ వార్డ్ కు చెందిన భాజపా నాయకులు శేశగాని నరేష్ గౌడ్ తన 300 మంది అనుచరులతో కలిసి భారసా లో చేరారు.



## కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాజీ ఎమ్మెల్యే ఫైర్

మాజీ ఎమ్మెల్యే బూడిది భిక్షమయ్యగౌడ్

**రామన్నపేట విశాల భారతి:** రామన్నపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ అక్రమ సంపాదనతో రాజకీయ నాయకులను సంతలో పశువులను కొనుగోలు చేసినట్టు చేస్తూ రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతున్నారని ఒక దళిత ఎమ్మెల్యేని ఇబ్బంది పెట్టాలని టికెట్లు ఇప్పిస్తామని నాయకుల దగ్గర కోట్లాది రూపాయలు దండుకొని ఆ డబ్బులతో నకిరేకల్ నియోజకవర్గంలో కొంతమంది నాయకులకు ప్యాకేజీలతో కొనుగోలు చేసి ఇబ్బంది పెట్టాలని చూడడం జరుగుతుంది ఎవ్వరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా నకిరేకల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం చిరుమర్తి లింగయ్య మూడోసారి ఎమ్మెల్యేగా గెలవడం పక్కా అని దీనిని ఎవ్వరూ ఆపలేరని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం సింగిల్విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం టిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి జాడ సంతోష్ సర్పంచులు రేఖ యాదయ్య ఎంపీటీసీలు గొరిగె నరసింహ ఎండి ఆమీర్ ఉప సర్పంచ్ పొడిచేడు కిషన్ నాయకులు బందెల రాములు బత్తుల వెంకన్న సాల్వేరు అశోక్ ఎండి ఇనాయతు లవణం రాము బాలగోని శివ మిర్యాల మల్లేశం గోదాస్ ప్రవీణ్ ఆవుల నరేందర్ ఆవుల శ్రీధర్ గర్దాస్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## కొండ మురళిని కలిసిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**దేవరుప్పుల విశాల భారతి:**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని వారి నివాసంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు ఇప్ప పృథ్వీ రెడ్డితో పాటు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా.పాలకుర్తి కి సంబంధించిన పలు విషయాలు చర్చించారు. ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించడానికి ఝాన్సీ యశస్విని రెడ్డికి మద్దత్తు తెలుపాలని పృథ్వీ కోరగా తప్పకుండా పాలకుర్తిలో దయాకర్ రావు ఓటమి కోసం అన్ని రకాలుగా సహకరిస్తానని కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పని చేయాలని అన్నారు .వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపిన కొండా మురళి ఈ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు,పాలకుర్తి నియోజకవర్గ వాస్తవ్యుడు పనికెర మోహన్ రాజు,తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు పాండు రంగా రెడ్డి, తీగల నాగరాజు, పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు నలమాస రమేష్, దేవరుప్పుల యువజన నాయకులు తాళ్లపెల్లి వేణు,రాపాక లక్ష్మణ్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంతోనే మీ సమస్యలకు మోక్షం

తిరుమలాయపాలెం మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి

**తిరుమలాయపాలెం విశాల భారతి:** పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను మీ ఆశీస్సులు, దీవెనలు అందించి గెలిపించండి. నేను గెలిచి. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చాక. మీ వద్దకే అధికారులను పిలిపిస్తా. అక్కడిక్కడే మీరు ఎదుర్కొంటున్న సమస్యలను. న్యాయబద్ధమైన మీ కోరికలను పరిష్కారం చేయిస్తానని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.తిరుమలాయపాలెం మండల పరిధిలోని రావిచెట్టు తండా, పడమటి తండా, హైదర్ సాయి పేట, జల్లేపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ. ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల పర్యటనకు విచ్చేసిన పొంగులేటికి ప్రతి గ్రామంలోనూ ఘనస్వాగతం లభించింది. ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంలో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక బాగుపడింది ఒక కల్వకుంట్ల కుటుంబం మాత్రమేనని విమర్శించారు. ఆ కుటుంబానికి వారి బంధువులకు మాత్రమే న్యాయం చేకూరిందని ఆరోపించారు. కొడుకు, కూతురు, అల్లుడు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన సన్నిహితులే ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగారన్నారు. అవినీతి బీఆర్ఎస్ను ఇంటికి సాగనంపి. మీ సమస్యలన్నింటికీ మోక్షం కలిగించే ఇందిరమ్మ రాజ్యానికి ప్రజలంతా ఓట్లు వేసి దీవించాలని కోరారు. గెలిచాక కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో పాటు ఇంకా అనేక రకాల పథకాలను ప్రజలు దరి చేరుస్తామని హామీ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధి కూడా కాంగ్రెస్ హాయంలోనే జరిగిందనే విషయాన్ని మరోమారు గుర్తు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ పార్టీ, ఇతర పార్టీలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధులు సమన్వయంతో పనిచేయాలి

- విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు
- పోలింగ్ కేంద్రాలలో పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావ్

**సూర్యాపేట విశాలభారతి :** ఎన్నికల విధులు కలసి సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ ఎన్నికల నిర్వహణ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ పై అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళిని తప్పక అనుసరించాలని సూచించారు. ముక్యంగా పి.ఓ, ఏ.పి.ఓ, ఓ,పి,ఓలు ఆయా నియోజక వర్గాలలో రెండో విడత ఇచ్చే శిక్షణ రోజున పోస్టల్ బ్యాలెట్ వేయాలని, పోస్టల్ బ్యాలెట్ ఎక్కడైనా తప్పిదం జరిగితే నేరుగా సర్వీస్ నుండి తొలగిస్తామని హెచ్చరించారు. జిల్లాలో 300 సర్వీస్ ఓట్లు ఉన్నాయని అలాగే ఆన్లైన్ ద్వారా సర్వీస్ ఓట్లు పతిశీలన జరుగుతుందని ఒక నోడల్ అధికారిని కూడా నియమించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పి.ఓ, ఏ.పి.ఓ లు 2940 మంది ఉండగా ఇప్పటివరకు 2162 మంది పోస్టల్ బ్యాలెట్ ఫామ్ అందుకున్నారని అన్ని నియోజక వర్గ ఆర్.ఓ కేంద్రాలలో పి.వి.సి కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని ఎక్కువగా నల్గొండ, ఖమ్మం, భువనగిరి యాదాద్రి జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ లు ఉన్నాయని తెలిపారు. ఈ జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ అందిస్తే తదుపరి చర్యలకై నల్గొండ లో అందచేస్తామని తెలిపారు. వికలాంగులు, అలాగే 80 సంవత్సరాల వృద్ధులు 1400 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో మెరుగు దొడ్లు, నీటి సదుపాయం, విద్యుత్, ఫ్యాన్స్, రాంపులు తప్పక ఉండాలని పనుకు పూర్తి కానీ చోట సత్వరమే అన్ని పనులను చేపట్టాలని సూచించారు. వికలాంగులు, వృద్ధుల ఓటింగ్ సమయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాలలో ట్రై సైకిళ్ళు, ఆటోలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్.పి. సి.ఈ. ఓ సురేష్, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, సి.పి.ఓ వెంకటేశ్వర్లు, డి.హెహ్.ఓ శ్రీధర్, డి.ఏ. ఓ రామారావు నాయక్, డి.ఈ. ఓ అశోక్, డి ఎం హెచ్వో కోటా చలం, ఆబ్కారీ పర్యవేక్షకులు అనిత, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సుంకరి రమేష్ ను పరామర్శించిన మంత్రి జగదీష్ రెడ్డి

- అనారోగ్యంతో కోలుకుంటున్న రమేష్
- ఆరోగ్య పరిస్థితిపై పై ఆరా

సూర్యాపేట విశాలభారతి: అనారోగ్యంతో చికిత్సపొందుతూ కోలుకుంటున్న బారాసా జిల్లా నాయకులు 19 వ వార్డ్ కౌన్సిలర్ సుంకరి అరుణ భర్త రమేష్ ను భగత్ సింగ్ నగర్ లోని వారి స్వగృహంలో మంత్రి జగదీష్ రెడ్డి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసిన మంత్రి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి వెంట చివ్వెంల జడ్పీటిసి సంజీవ నాయక్, చంద్రు నాయక్ తదితరులు ఉన్నారు.



## అభివృద్ధికి పట్టం కట్టండి

ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

**నడిగూడెం విశాలభారతి:**అభివృద్ధికి పట్టం కట్టి బిఆర్ఎస్ ను గెలిపించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు అన్నారు. సోమవారం మండలంలోని రత్నవరం గ్రామంలో కోదాడబిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపును కాంక్షిస్తూ గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందించిందని వాటితో పాటు ఇంకా మెరుగైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కన్నె బోయిన శ్రీనివాస్, బీసీ నాయకులు కూరాకుల కృష్ణమూర్తి ,మాజీ ఎంపిటిసి వీర గోవిందు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం వహించవద్దు

ఎంపీఓ వెంకటేశ్వరరావు



**పినపాక విశాల భారతి :** పినపాక మండలంలో పలు గ్రామపంచాయతీలలో ఎంపీఓ వెంకటేశ్వరరావు పర్యటించారు. గ్రామపంచాయతీలలో డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. ఉప్పాక గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటికకు వెళ్లే రహదారిని పరిశీలించారు. కల్వర్టు వద్ద గతంలో వరదలకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు. రహదారిపై నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలియజేశారు. తమ పరిధిలో ఉన్న పనులను నిర్వర్తించాలన్నారు. ఉదయం 5 గంటల నుండి చెత్త సేకరణ చేయాలన్నారు. రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కల చుట్టూ శుభ్రం చేసి ట్యాంకుల ద్వారా నీరు పోయాలన్నారు. బ్లీచింగ్ శానిటేషన్ పం బ్లీచింగ్ శానిటేషన్ పనులు తప్పనిసరి చేయాలన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీలలో పర్యటించి తనిఖీలు చేస్తామని, పనుల్లో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## రెడ్ డ్రాప్ అవార్డు అందుకున్న పల్లె రాజిరెడ్డి

**జఫర్ గడ్ విశాల భారతి :** జనగామ జిల్లా కునూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకులు పల్లె రాజి రెడ్డికి ఉత్తమ రక్తదాత అవార్డును సోమవారం అనంతపూర్ గుంతకల్ పట్టణంలో రెడ్ డ్రాప్ సేవా సమితి 12వ వార్షికోత్సవము పురస్కరించుకొని ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఆర్టీసీ సంస్థ ఎండి ఐపీఎస్ విసి.సజ్జనార్,డిజిపి నర్సింగప్ప చేతుల మీదుగా 36 సార్లు రక్తదానం చేసినందుకు గాను తెలంగాణ ప్రాణదాత సంస్థ ఫౌండర్ మహమ్మద్ బాబు జాన్ భాయ్ రాష్ట్రస్థాయి విశిష్ట ప్రాణ ప్రాణదాత పురస్కారం అవార్డుతో అత్యంత ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాణదాతల సహకారంతో రాష్ట్రస్థాయిలో స్వచ్ఛంద ప్రాణదాతలకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు.ఈ అవార్డుకు ఎంపిక చేసిన రెడ్ డ్రాప్ సంస్థ వ్యవస్థాపకులు వారి బృందానికి పేరుపేరునా ధన్యవాదాలు ఈ అవార్డు రావడం రాజిరెడ్డిని పలువురు అభినందనలు తెలిపారు.

# మూడవ రోజు 27 నామినేషన్లు దాఖలు

- ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్
- రోజు రోజు పెరుగుతున్న నామినేషన్ల సంఖ్య
- అధిక సంఖ్యలో ఇండిపెండెంట్ అభ్యర్థులు



**హైదరాబాద్, విశాలభారతి:** రాష్ట్ర శాసన సభకు జరిగే ఎన్నికలకుగాను హైదరాబాద్ జిల్లాలో మూడవ రోజు సోమవారం 25 మంది అభ్యర్థులు 27 నామినేషన్లు దాఖలు చేయగా మొత్తం ఇప్పటి వరకు 47 నామినేషన్లు 42 మంది దాఖలు చేశారని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. నేడుముషీరాబాద నియోజకవర్గం లో రెండు నామినేషన్లు దాఖలు కాగా అందులో ఇండిపెండెంట్ అభ్యర్థి రెడ్డి మల్ల పార్వతి, ధర్మ సమాజ పార్టీ అభ్యర్థిగా ముత్యాల రాజేష్ నామినేషన్లు దాఖలు చేశారు. మలక్ పేట్ నియోజకవర్గం లో ఐదు నామినేషన్లు దాఖలు కాగా అందులో ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎల్.అశోక్ నాథ్, భార్గవి కజాయం, పోల్కం శ్రీనివాస్, మహ్మద అక్రం అలీ ఖాన్ లు నామినేషన్లు దాఖలు చేశారు. అంబర్ పేట్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి పొన్నపాటి చిన్న లింగన్న నామినేషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో రెండు నామినేషన్లు కాగా యుగ తులసి పార్టీ అభ్యర్థి డి.నాగరాజు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్ సత్యానందన డేవిడ్ నామినేషన్లు దాఖలు చేశారు. సనత్ నగర్ నియోజకవర్గంలో బి.ఆర్.ఓస పార్టీ అభ్యర్థి సర్రరాపు శ్రీశైలం నామినేషన్ దాఖలు చేశారు.నాంపల్లి నియోజకవర్గంలో ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి మహ్మద్ మాజీద్ హుస్సేన్ నామినేషన్ దాఖలు చేశారు. కార్వాన్ నియోజకవర్గంలో ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి కౌసర్ మోయినుద్దీన నామినేషన్ దాఖలు చేశారు. గోషామహల్ నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలు కాగా అందులో ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థి బి.శ్రీనివాస్, ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి మహ్మద అబ్దుల్ అజీమ్, బి.ఎస్.పి పార్టీ అభ్యర్థి కళ్యాణి నందేష్ కుమార్ నామినేషన్లు దాఖలు చేశారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఐ.ఎన్.సి పార్టీ అభ్యర్థి బి.నగేష్, బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి ముప్పిడి సీతారాం రెడ్డి లు నామినేషన్లు దాఖలు చేశారు. యాకత్ పుర నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలు కాగా ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి జాఫర్ హుస్సేన్ రెండు సెట్లు, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి ఎన్.అనిల్ కుమార్ ఒక సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. బహదూర్ పుర నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలు కాగా అందులో జై మహా భారత పార్టీ అభ్యర్థి షేక్ షహీన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేష్ కుమార్ పులిపాటి, బి.జె.పి పార్టీ అభ్యర్థి వై.నరేష్ లు నామినేషన్లు దాఖలు చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి రాహుల్ గుప్తా కోడారపు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఐ.ఎన్.సి పార్టీ అభ్యర్థి వెన్నెల జి.వి నామినేషన్లు దాఖలు చేశారు. మూడవ రోజు జూబ్లీహిల్స్, చార్మినార్ నియోజక వర్గాలలో ఎవ్వరూ కూడా నామినేషన్ వేయలేదు.

**రెండవ రోజు దాఖలైన నామినేషన్లు:**
ముషీరాబాద్ నియోజకవర్గం నుండి ధర్మ సమాజ్ పార్టీ నుండి ముత్యాల రాజేష్, మలక్ పేట్ నియోజక వర్గం నుండి రెండు నామినేషన్లు ఇండిపెండెంట్ అభ్యర్థిగా సయ్యద్ బిలాల్, బహుజన సమాజ్ పార్టీ (BSP) నుండి అల్గోల రమేష్ లు నామినేషన్లు దాఖలు చేశారు. అంబర్ పేట్ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా దేవరుప్పల శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఆమ్ ఆద్మీ పార్టీ నుండి మహ్మద మాజీద్ నామినేషన్ దాఖలు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా సుదిరెడ్డి శివ శంకర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నాంపల్లి నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి (BRS) నుండి సంతోష్ కుమార్ నాలుగు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. గోషామహల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ (BJP) నుండి టి.రాజాసింగ్ నామినేషన్ దాఖలు చేశారు. యాకత్ పుర నియోజకవర్గంలో రెండు నామినేషన్లు దాఖలు చేయగా అందులో ఇండిపెండెంట్ అభ్యర్థి మహమ్మద్ అక్రం ఆలీ ఖాన్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎ.సరిత నామినేషన్ దాఖలు చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో శ్రమజీవి పార్టీ నుండి జాజుల భాస్కర్ నామినేసన దాఖలు చేశారు.

**మొదటి రోజు దాఖలైన నామినేషన్లు:**
ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో SUCI (కమ్యునిస్టు) పార్టీ అభ్యర్థి కురకుల జ్యోతి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా షాబాద్ రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. గోషామహల్ నియోజకవర్గంలో రెండు నామినేషన్లు దాఖలు కాగా అందులో సోషలిస్టు పార్టీ అభ్యర్థి బి.వి.రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొగిలి సునిత నామినేషన్లు దాఖలు చేశారు. మలక్ పేట్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గా మహమ్మద్ అక్రం అలీ ఖాన్, అంబర్ పేట్ నియోజకవర్గంలో శివసేన (UBT) పార్టీ అభ్యర్థిగా సుదర్శన్ అందారపు నామినేషన్లను దాఖలు చేశారు.
కాగా ఎన్నికల సంఘం జారీచేసిన నోటిఫికేషన్‌ను అనుసరించి నేడు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 10వ తేదీ వరకు స్వీకరించే నామినేషన్లను ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో అభ్యర్థులు దాఖలు చేయాల్సి ఉంటుంది.



## ముదిరాజులతో తెల్లం ఆత్మీయ సమ్మేళనం

**భద్రాచలం విశాల భారతి:** ముదిరాజ్ సోదరుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ భద్రాచలం బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు. ముదిరాజ్ బజార్ నందు నిర్మల్ రావు ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముదిరాజ్ ల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న, ఎమ్మెల్సీ భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాత మధుసూదన్ రావు మాట్లాడుతూ భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలిపించాలని కోరారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోనే ముదిరాజ్ లా అభివృద్ధికి ఎనలేని కృషి బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. ముదిరాజ్ లను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే నిత్యం నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తానని తన కారు గుర్తుపై అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముదిరాజ్ సోదరులను ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అరికెళ్ల తిరుపతిరావు కొనిశెట్టి కృష్ణమూర్తి తాంద్ర నరసింహారావు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మెడిసిటీ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం

**భువనగిరి విశాల భారతి:** మండలం మాన్నేవారి పంపులో మేడ్చల్ పరిధిలోని మెడి సిటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ , కంటి, చెవి,ముక్కు,గొంతు ,వరిబీజము,బీజకుట్టు,గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు, గ్రామ ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో 110మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 33 మందిని రిపర్ రాయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయినీ పాండు, డాక్టర్లు ఇమ్రాన్,రంజిత, దస్తాగిరి ,స్రావిక, శ్రీకృష్ణ, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, సత్యనారాయన, శ్రావని,పాల్గొనడం జరిగింది. పాల్గొనడం జరిగింది.

## లిక్కర్ దందాకి వెరిట్‌తో చెక్

- మార్గదర్శకాలు జారీ చేసిన ఎన్నికల కమిషన్-క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పూర్తి వివరాలు



**చౌటుప్పల్ విశాల భారతి:** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి అక్రమ మద్యం అరికట్టడంలో భాగంగా మద్యం యొక్క వాస్తవికతను తెలుసుకోవడానికి మెరిట్ యాప్ ను రూపొందించబడినదని జిల్లా ఎక్సైజ్ సూపరిండెడ్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వేర్ ఇట్ యాప్ ద్వారా మద్యం బాటిల్ తెలంగాణ రాష్ట్రానికి చెందినదా కాదా తెలుసుకోవచ్చు అని లిక్కర్ బాటిల్ పై క్యూఆర్ కోడ్ ఉంటుందిని, దానిని స్కాన్ చేస్తే బాటిల్ ఏ ప్రాంతానికి చెందినదో తెలుసుకోవచ్చు నని, నాన్ డ్యూటీ లిక్కర్ నకిలీ లిక్కర్ తెలుసుకోవచ్చని తెలియజేస్తూ వేర్ఇట్ ఆప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. అక్రమ గోదాములు మద్యం అమ్మకాలను సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 నెంబర్ కు ఫిర్యాదు చేసుకోవచ్చని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.







## నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలు

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు సోమవారం బీఆర్ఎస్,కాంగ్రెస్, డీఎస్పీ పార్టీ ల నుండి మూడు నామినేషన్ లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా తెలిపారు. నామినేషన్ ల స్వీకరణ ఈ నెల 3 నుండి 10 వరకు ప్రారంభం అయ్యింది.అందులో భాగంగా మూడో రోజైన సోమవారం మూడు నామినేషన్ లు దాఖలు అయ్యాయి.ముందుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునిల్ కుమార్ తరపున కమ్మర్ పల్లి,భీమ్‌గల్,మెండోరా, వేల్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, బోదిరే స్వామి, కొత్తింటి ముత్యం రెడ్డి,నర్సరెడ్డి,తడ్ పాకల్ అనిల్, ప్రసాద్ లు నామినేషన్ సెట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిత్ర మిశ్రా కు అందించారు.అనంతరం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తన సతీమణి వేముల నీరజ రెడ్డి, కేతిరెడ్డి సురేష్ రెడ్డి,డాక్టర్ మధు శేఖర్,రాజేశ్వర్, ఎల్ఎన్బీ రాజేశ్వర్ లతో కలిసి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కి అందజేశారు. డీఎస్పీ పార్టీ నుండి మంగళవారం మహిపాల్ అలియాస్ భోజన్న తన నామినేషన్ సెట్ ను రిటర్నింగ్ అధికారికి అందించారు. నామినేషన్ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సైలు హరిబాబు, వినయ్ కుమార్ తదితరులు బందో బస్తు నిర్వహించారు.



## బీఎస్పీలో పిల్లలమర్రి మాజీ సర్పంచ్ లింగస్వామి చేరిక

**బీఎస్పీ జెండాలతో జనసంద్రంగా మారిన పిల్లలమర్రి**

Bసూర్యాపేట రూరల్ మండలం పిల్లలమర్రి మాజీ సర్పంచి సోమగాని లింగస్వామి యాదవ్ తోపాటు 500 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం రాత్రి బీఎస్పీ పార్టీలో చేరారు.
పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారు పార్టీ కండువాను కప్పి బిఎస్పీ పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ.
పోరాటాలు చేసి, ప్రాణ త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను అగ్ర కులాల నాయకులు పాలన చేస్తూ బహుజనులను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.గత 75 సంవత్సరాలుగా ఓట్లు వేస్తూ బానిసలుగా బతుకుతున్నామని అన్నారు.
రానున్న రోజుల్లో మన పిల్లలు ఉన్నత చదువులతో పాటు ఉద్యోగాలు సాధించాలంటే బహుజన రాజ్యం ఏర్పాటు కావాలని కోరారు.బహుజనులంతా ఎప్పుడు సేవ చేస్తూనే ఉండాలా ? పాలన చేయకూడదని ప్రశ్నించారు.రెడ్డి నాయకుల పాలన నుంచి విముక్తి పొందాలంటే బహుజన వాదాన్ని బలపరిచి ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ సోమగాని లింగస్వామి, చెరుకుపల్లి వెంకట లాలు తో పాటు పిఎసిఎస్ డైరెక్టర్ మామిళ్ల ఎల్లయ్య, వార్డు సభ్యులు గోగుల వెంకన్న, నన్నేపల్లి జగన్, జక్కలి గంగరాజు, నారా బోయిన వెంకన్న, బట్టు సైదులు, జెర్రిపోతుల సత్యనారాయణ, దోరపల్లి దేవయ్య, చెరుకుపల్లి ఎల్లయ్య, లొడంగి మల్లయ్య, వల్లాల యాదగిరి, గుండెబోయిన శ్రీశైలం, వల్లాల మల్లయ్య, టంగుటూరి శంభు లింగం, జి. సైదులు, ఎస్.కె జానీ పాషా, నారబోయిన జానీ, ఎర్రంశెట్టి లక్ష్మమ్మ, టంగుటూరి నాగమ్మ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్, పాతర్లపాడు సర్పంచి కేశబోయిన మల్లయ్య, తుమ్మల పెన్ పహాడ్ ఎంపీటీసీ ఉప్పుల మల్లయ్య యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ మామిళ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రాఫ్ తగ్గుతుందా.?

- సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రచారంలో విఫలం.?
- వ్యక్తిగత దూషణలు చేటు చేస్తున్నాయా.?
- పత్రికలకి సమాచారం ఇవ్వడంలో ఎమ్మెల్యే విఫలం
- ప్రత్యేక కథనం త్వరలో...



నకిరేకల్ విశాలభారతినకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ తగ్గుతోందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గ్రాఫ్ తగ్గడానికి కారణాలేంటి అని ఎందుకు బిఆర్ఎస్ గ్రాఫ్ తగ్గుతుంది అంటే ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గూర్చి ప్రచారం చేయడంలో బిఆర్ఎస్ నాయకులు విఫలం అయ్యారని అనుకుంటున్నారు. మరీ ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు పత్రికలకి సమాచారం ఇవ్వడంలో ఎమ్మెల్యే విఫలం అయ్యారని కొంత మందికి మాత్రమే సమాచారం ఇవ్వడం కరెక్ట్ కాదు అనేది మీడియా ప్రతినిధుల వాదన.? ఎంపీ పై ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలే చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పార్టీ మారడానికి కారణమా.? ఎందుకు ఈ నిర్లక్ష్యం ఎందుకీ వివక్ష బిఆర్ఎస్ గ్రాఫ్ తగ్గడానికి గల కారణాలపై పూర్తి వివరాలతో **ప్రత్యేక కథనం త్వరలో...**



## ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా అన్నమోని గోవిందారాజు

చౌటుప్పల్ విశాల భారతి: పట్టణ కేంద్రంలో ఎన్నికల అధికారి బొబ్బలి శ్రీరాములు గారి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షునిగా అన్నమోని గోవిందరాజు, గౌరవ అధ్యక్షులుగా పల్చం రాములు మరియు గౌరవ సలహాదారునిగా దేశ గాని సత్యనారాయణ, పాశం వెంకయ్య ఎలమంచి శ్రీనివాస్ బొబ్బల రాములు బుంగపట్ల కృష్ణ ఉపాధ్యక్షులుగా బొబ్బిలి కాళేశ్వర్ గొలుగు శ్రీనివాస్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు కీశే అన్నమోని రాములు గారికి సంతాప సభ ఏర్పాటు చేసి పుష్పాంజలితో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులందరూ పాల్గొన్నారు.



## కెసిఆర్ సంక్షేమ పథకాలే మళ్లీ బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయి

**మండల పార్టీ అధ్యక్షులు గుగులోత్ కృష్ణ నాయక్**

**గరిడేపల్లి విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర రథసారధి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ సంక్షేమ పథకాలే మళ్లీ బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని మండల పార్టీ అధ్యక్షులు గుగులోత్ కృష్ణ నాయక్ దీమా వ్యక్తం చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకటరాంపురం, గారకుంటతండా పరెడ్డిగూడెం గ్రామాలలో నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత యంగ్ అండ్ డైనమిక్ లీడర్ శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించిన మండల నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను డోర్ పోస్టర్ రూపంలో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించమన్నారు.కేసీఆర్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని మరలా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు పేదలకు ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే స్పందించి నేనున్నానని భరోసా ఇచ్చేటటువంటి నాయకుడు శానంపూడి సైదిరెడ్డి ఇలాంటి నాయకుడిని మరల మనం నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ కృష్ణ నాయక్,మండల వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మచ్చబోతుల కృష్ణ, వెంకట్రాంపురం గ్రామ సర్పంచ్ గాలి రామకృష్ణ యాదవ్, మండల నాయకులు కుక్కునూరి అంజయ్య,బోధ సైదిరెడ్డి, బోల్లగాని సైదులు మరియు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తరుగు పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

కోదాడ విశాల భారతి: తేమ, తరుగు పేరిట మిల్లుల యజమానులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అఖిలపక్ష రైతులతో కలిసి మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గానికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వరి కోతలు ప్రారంభమైన సందర్భంగా ధాన్యాన్ని మిల్లులకు తరలించే రైతులకు తేమ, తరుగు వే బ్రిడ్జి ఇతర కారణాలతో 5 కేజీల వరకు తరుగు తీస్తున్నందున రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. 75 కేజీల ధాన్యం బస్తాకు ఖాళీ బస్తా తూకం ఒక కేజీ మాత్రమే తీయాలి అని తెలిపారు. బోరాలలో తెచ్చే ధాన్యంనకు ఎటువంటి తరుగు లేకుండా క్వింటాల చొప్పున రైతులకు లెక్క కట్టించడంతో పాటు వే బ్రిడ్జి మోసాల్లో కూడా రైతులు నష్టపోతున్నారని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఖమ్మం రోడ్డులో, కొమరబండ రోడ్డులో వే బ్రిడ్జిని ఏర్పాటుచేసి పూర్తి పారదర్శకంగా రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు సంఘం నాయకులు దొడ్డ వెంకటయ్య, ఉదయగిరి, వక్కవంతుల నరసింహారావు, మెదరమెట్ల వెంకటేశ్వర్లు, కొల్లు వెంకటేశ్వర్లు, ముత్యాలు, బద్దం కృష్ణారెడ్డి, నాగభద్రం, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.



## చివరి వరకు బీఆర్ఎస్ లోనే ఉంటా

- పార్టీ మార్పు వార్తలను కొట్టి పారేసిన జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారంపై రిటర్నింగ్ అధికారి, ఎస్పి లకు ఫిర్యాదు
- ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకనే కుట్రలు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలపై మండిపాటు
- 50 వేల మెజారిటీ తో జగదీష్ రెడ్డి గారిని గెలిపించడమే మా ఎజెండా
- జగదీశ్ అన్నతోనే పయనం

**సూర్యాపేట, విశాలభారతి:** తాను పార్టీ మారుతునట్లు సోషల్ మీడియా లో వస్తున్న వార్తలను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్ తీవ్రంగా ఖండించారు. తన పై జరుగుతున్న ప్రచారం ఫేక్ అని కొట్టిపారేశారు. తనపై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలతో కలసి సూర్యాపేట ఆర్డీవో కార్యాలయం లో సోమవారం రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన గోపగాని ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ ను, మ నేత జగదీష్ రెడ్డి గారిని ఎదుర్కోలేక కుట్రలు చెయడం హేయమైన చర్య అన్నారు. ప్రజలను కన్ఫ్యూజ్ చేయడానికే ఇటువంటి కుట్రలకు తెరలేపారని ప్రతిపక్షాల పై మండిపడ్డారు. ప్రాణం పోయినా బీఆర్ఎస్ ను వీడేది లేదన్నారు.మా నేత జగదీష్ రెడ్డి గారు 50 వేల మెజారిటీ సాధించడమే మా అందరి ఎజెండా అన్నారు. అనంతరం తప్పుడు పోస్టులు చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ ను కలిసి ఫిర్యాదు చేశారు. గోపగాని వెంట ఎంపీపీ మర్ల చంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, పిల్లు, బైరు వెంకన్న గౌడ్, కక్కిరేని నాగయ్య గౌడ్, పల్స వెంకన్న , బొల్లె జానయ్య తదితరులు వున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# దీపావళికి 'గేమ్ ఛేంజర్' సాంగ్ రిలీజ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. ఎన్నో సూపర్ డూపర్ బ్లాక్ బస్టర్ చిత్రాలను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్ ఈ మూవీని నిర్మిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ అన్ కాంప్రమైజ్‌డ్‌గా అంచనాలకు ధీటుగా గేమ్ చేంజర్‌ను నిర్మిస్తున్నారు. RRR వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ చేస్తోన్న సినిమా కావటంతో గేమ్ ఛేంజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. గేమ్ చేంజర్ సినిమా నుంచి గతంలో ఓ పాట లీక్ అయింది. దీనిపై నిర్మాత దిల్ రాజు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సాంగ్ లీక్‌పై సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ లీకులో భాగమైన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి లీకులు చేయొద్దని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీ చాంద్ భాషా, ఎస్సై శ్రీ భాస్కర్ రెడ్డి, శ్రీ ప్రసేన్ రెడ్డి, శ్రీ సాయి తేజ్ గార్ల బృందం ఈ కేసును చేధించారు. సాంగ్ లీక్ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వీరి మీద ఐటీ చట్టంలోని సెక్షన్ 66సీ, 66 ఆర్/డబ్ల్యూ కింద కేసు నమోదు చేశారు. దీపావళి సందర్భంగా 'గేమ్ ఛేంజర్' సినిమా నుంచి తొలి సాంగ్‌ను విడుదల చేస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్‌లతో పాటు మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్.తమన్ కలిసి తొలిసారి వర్క్ చేస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా నుంచి పాటను పాన్ ఇండియా రేంజ్‌లో దీపావళికి గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని చిత్ర యూనిట్ తెలియజేసింది.

# దివాలీకి ముందే సమంత తారా జువ్వలా!

అప్పడే వీధుల్లంట పటాస్ ల మోత మొదలైపోయింది. పిల్లలంతా పోటీ పడీ మరి మోతెక్కిస్తున్నారు. ఎవరి టపాస్ ఎంత గొప్పగా పేలిందో? చర్చించుకుంటున్నారు. తాజాగా సమంత కూడా తగ్గేదేలే అంటోంది. వారు సౌండ్ పొల్యూషన్ క్రియేట్ చేస్తే ..నేను సౌండ్ లెస్ పొల్యూషన్ అంటూ ఓ హాట్ పటాస్ తో ముందు కొచ్చేసింది. దివాలీ వారం రోజులు ముందుగానే సొగసరి ఇలా హాట్ పటాస్ లా పేలింది. నీలం రంగు షోల్డర్ లెస్ డిజైన్ లో మతాబులా ఆకట్టుకుంటుంది. సొగసరి ముస్తాబైన విధానం చూపరుల్ని కను తిప్పనివ్వలేదు. అమ్మడి మ్యాకప్..హెయిర్ స్టైల్..ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది సామ్ ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం సొగసరి వెకేషన్ లో భాగంగా అమెరికాలో ఉన్న సంగతి తెలిసిందే. అక్కడి నుంచే ఈ డిజైన్ ని షేర్ చేసింది. దివాలీ సందర్భంగా ఈ ట్రీట్ అంటూ ఓ పోస్ట్ చేసింది. పండుగ ఇంకా వారం రోజులు ముందుగానే ఇలా హాట్ ట్రీట్ షురూ చేసింది. ఇక దివాలీ రోజున సంప్రదాయ దుస్తుల్లో కనిపిస్తుందా? లేక సొగసైన దుస్తులతోనే కవ్విస్తుందా? అన్నది ఇప్పుడు హాట్ డిస్కషన్. సామ్ ఎంతో స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపుతుంది. తనకి నచ్చినట్లు ఉంటుంది. విమర్శ లొచ్చినా పట్టించు కోదు. సెలబ్రిటీ వరల్డ్ లో ఇలాంటివన్ని చాలా సహజంగా భావించే నటి. అలా ఉంది కాబట్టి జీవితాన్ని అన్ని కోణాల్లో చూడగల్గుతుంది. తన స్వీయా అనుభవాలు చెప్పకొస్తుంది. ఇక సామ్ అమెరికా నుంచి తిరిగి రాగానే యధావిధిగా మళ్లీ సినిమాలతో బిజీ అవుతుంది. ఆ రకమైన ప్రణాళిక అమ్మడి వద్ద సిద్ధంగా ఉంది. ఇప్పటికే బాలీవుడ్ లో కొన్ని ప్రాజెక్ట్ లు సెట్ చేసి పెట్టుకుంది. చైతో విడాకుల తర్వాత బాలీవుడ్ పై దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. అలాగని టాలీవుడ్ కి దూరం కాలేదు. ఫేమస్ అయిన ఇండస్ట్రీని అశ్రద్ధ చేయకుండానే బాలీవుడ్ ప్రణాళిక వేసుకుని ముందుకెళ్తోంది.



# మా ఊరి పొలిమేర 2 నా తొలి సక్సెస్

: నిర్మాత గౌరిక్రిష్ణ



మాఊరి పొలిమేర' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన చిత్రం "మా ఊరి పొలిమేర 2" డా.అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల ముఖ్యతారలుగా నటించిన ఈ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. గౌరికృష్ణ నిర్మించిన ఈ చిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేశారు. విడుదలైన రోజు నుంచి ప్రేక్షకాదరణతో బ్లాక్‌బస్టర్ విజయం దిశగా చిత్రం కొనసాగుతుంది. ఈ సందర్భంగా నిర్మాత గౌరిక్రిష్ణ పాత్రికేయులతో ముచ్చటించారు. ఇది నా తొలి సక్సెస్. చాలా కొత్తగా వుంది. నేను ఊహించని విజయం. ప్రేక్షకుల నుంచి ఇంత గొప్ప స్పందన వస్తుందని అనుకోలేదు. మొదట్లో అందరూ చిన్న సినిమాగానే చూశారు. ఫలితం ఓ పెద్ద సినిమాలా వచ్చింది. రోజు రోజుకు వసూళ్లు పెరుగుతున్నాయి. థియేటర్‌లు కూడా పెరిగాయి. పార్ట్ చూసిన వాళ్లందరూ బాగుందని అన్నారు. ఈ రోజు పార్ట్2 ట్రైలర్ విడుదల కాగానే పార్ట్ 1 ట్రెండింగ్‌లోకి వచ్చింది. మొదటి పార్ట్ హిట్ అయ్యిందని పొలిమేర 2 తీయలేదు. ముందే దీనికి సీక్వెల్ ప్లాన్ చేశాం. దర్శకుడి మీద నమ్మకంతోనే పొలిమేర 2 తీశాం. పార్ట్ 2 థియేటర్‌లో విడుదల చేయాలని ముందే అనుకున్నాం. మా వూరి పోలిమేర 2 ఖచ్చితంగా థియేటర్‌లో విడుదల చేద్దామని అనుకున్నాం. అనుకున్నట్లుగానే ఆ దిశగానే ప్రయత్నాలు చేశాం. టీమ్ అంతా కలిసి థియేటర్లు తిరుగుతున్నాం. ఆడియన్స్ ప్రతి సన్నివేశాన్ని ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రతి ట్విస్ట్‌కు ఎంతో థ్రిల్‌గా ఫీలవుతున్నారు. థియేటర్‌లో వాళ్ల అరుపులు, కేకలు చూసి మా కష్టాన్ని మర్చిపోయాం. నేటి సమాజంలో జరుగుతున్నకొన్ని సంఘటనల ప్రేరణతో దర్శకుడు ఈ కథను రాసుకున్నాడు. కాన్సెప్ట్ కూడా కొత్తగా వుండటంతో ఈ నేపథ్యాన్ని ఎంచుకున్నాను. తొలి సక్సెస్ కిక్కు ఇచ్చింది. ఈ చిత్ర విజయం నా లో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. తప్పకుండా భవిష్యత్‌లో మరిన్ని మంచి సినిమాలు తీయాలనుకుంటున్నాను. మంచి కథలతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడమే నిర్మాతగా నా లక్ష్యం. గీతా ఆర్ట్స్ సంస్థ కు చెందిన వ్యక్తి విడుదల చేయడం వల్ల సినిమాకు బాగా ప్లస్ అయ్యింది.మంచి థియేటర్‌లు దొరకడం, మంచి ప్రమోషన్ చేయడంతో సినిమాకు మంచి బజ్ వచ్చింది.

# హ్యాపీ బర్త్ డే టు అనుష్క శెట్టి

ఫేస్ ఆఫ్ ది సినిమాగా చెప్పుకునేది హీరోనే. ఆ హీరోలకు సమానంగా ఇమేజ్ తెచ్చుకునే హీరోయిన్స్ అరుదుగా వస్తుంటారు. అలాంటి అరుదైన నాయిక అనుష్క శెట్టి. తన అందం, అభినయం,విజయాలతో హీరోలకు సమానంగా ఇమేజ్, మార్కెట్ సంపాదించుకుంది అనుష్క. ఆమె నటించిన లేడి ఓరియెంటెడ్ సినిమాలు అరుంధతి, రుద్రమదేవి, భాగమతి బాక్సాఫీస్ వద్ద తిరుగులేని విజయాల్ని సాధించి ఈ విషయాన్ని ప్రూవ్ చేశాయి. రీసెంట్ గా అనుష్క నటించిన "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో అనుష్క చేసిన అన్విత క్యారెక్టర్ ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది. తన నటన హైలైట్ గా సాగిన "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" ఒక స్పెషల్ మూవీగా సెలబ్రిటీల, ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటూనే కమర్షియల్ గా పెద్ద సక్సెస్ అందుకుందీ సినిమా. అటు దాదాపు అందరు స్టార్ హీరోలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూనే సోలోగా హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీస్ తో మెప్పించడం ఆమెకే సాధ్యమైందని అనుకోవచ్చు. 'వేదం' సినిమాలో సరోజ క్యారెక్టర్ లో అనుష్క నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అరుంధతి, వేదం, రుద్రమదేవి సినిమాల్లోని నటనకు గానూ ఆమె 'ఫిలిమ్ ఫేర్' అవార్డును అందుకున్నారు. నాగార్జున హీరోగా నటించిన సూపర్ సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టారు అనుష్క. మొదటి సినిమాతోనే అందం,అభినయంతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. బాహుబలి సినిమాలోని 'దేవసేన' పాత్రలో అనుష్క నటన ఆమెను కెరీర్‌లో అగ్ర స్థానంలో నిలబెట్టింది. అందరికీ ఇష్టమైన స్వీట్ హీరోయిన్ స్వీటీ అనుష్క శెట్టి కెరీర్ ఇలాగే ఘన విజయాలతో సాగాలని కోరుకుంటూ హ్యాపీ బర్త్ డే టు హర్.



# తరగని అందం శ్రియ

ఇష్టం సినిమా తో దాదాపు ఇరవై ఏళ్ల క్రితం తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రియ శరన్. ఈ అమ్మడు ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అయినా కూడా అందం ఏమాత్రం తగ్గలేదు. అలాగే ఇప్పటికి కూడా అడపా దడపా సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటూనే ఉంది. రెండు దశాబ్దాల సినీ కెరీర్ లో శ్రియ ఎన్నో విజయాలు సొంతం చేసుకుంది. పెళ్లి అయ్యి పాపకి జన్మనిచ్చిన తర్వాత కూడా శ్రియ అందం ఏమాత్రం తగ్గలేదు. పైగా ఈ మధ్య కాలంలో ఆమె అందం మరింతగా పెరిగింది అంటూ కొందరు మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా తన పాపతో ఉన్న ఫోటోలతో పాటు ఇలాంటి హాట్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా కుర్రకారును కవ్విస్తూనే ఉంది. ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత పీక్స్ కి చేరింది అంటూ చెప్పడానికి ఇదే నిదర్శణం. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తున్న ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో గతంలో ఎన్నో సార్లు నెటిజన్స్ చూసే ఉంటారు. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా చీర కట్టు లో పైట కొంగు పూర్తిగా పక్కకు ఉంచి క్లీ వేజ్ షో చేసింది. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తున్న శ్రియ శరణ్ కి సీనియర్ స్టార్ హీరోల నుంచి వరుస ఆఫర్లు రావాల్సిన అవసరం ఉందంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందంగా అందాలను ఆరబోయడం ఈ తరం కొత్త హీరోయిన్స్ కి సాధ్యం కాదు అంటూ శ్రియ అభిమానులు మాట్లాడుకుంటున్నారు.



# రవితేజ 'ఈగల్' బ్లాస్టింగ్ టీజర్



మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ ఇంటెన్స్ అండ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్' కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో సంక్రాంతి విడుదలకు సిద్ధమవుతోంది. రవితేజ డిఫరెంట్ షేడ్స్‌ని చూపించిన గతంలో విడుదల చేసిన గ్లింప్స్ వైరల్‌గా మారింది. సినిమా టీజర్‌ని విడుదల చేసి ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. "కొండలో లావాని కిందకి పిలవకు... ఊరు ఉండదు...నీ ఉనికి వుండదు" అంటూ రవితేజ పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో, స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తూ టీజర్ ఓపెన్ అయ్యింది. ప్రజలకు అపోహగా, ప్రభుత్వాలు దాచిపెట్టిన కథగా హీరో చేసే విధ్వంసాన్ని విజువల్స్ అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. చివరిగా రవితేజ పవర్ ఫుల్ గా పరిచయమౌతూ డిఫరెంట్ అవతార్స్ లో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. అత్యుత్తమ సినిమాటోగ్రాఫర్‌లలో ఒకరైన కార్తీక్ ఘట్టమనేని తన అద్భుతమైన టేకింగ్‌తో డైరెక్షన్‌లో తన నైపుణ్యాన్ని చూపించారు. ప్రిమైజ్, నెరేటివ్ ప్రామెసింగ్‌గా వున్నాయి. కార్తీక్, కమిల్ ప్లోకీ, కర్మ్ చావ్లాతో కలిసి క్యాప్చర్ చేసిన కెమెరా బ్లాక్‌లు అద్భుతంగా ఆకట్టుకున్నాయి. దావ్‌జాంద్ చేసిన అద్భుతమైన స్కోర్ విజువల్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్ర నిర్మాణ విలువలు ఆత్యున్నతంగా వున్నాయి. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీనాగేంద్ర తంగాల మాస్టర్ వర్క్ ఆకట్టుకుంది.

# 'నరకాసుర' ఒక టికెట్ పై ఇద్దరికి సినిమా చూసే ఛాన్స్



రక్షిత్ అట్లూరి, అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరో హీరోయిన్స్ గా నటించి ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది "నరకాసుర" సినిమా. సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్స్ లో డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మించిన ఈ చిత్రానికి సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహించారు. "నరకాసుర" మూవీకి అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా సక్సెస్ మీట్ లో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు "నరకాసుర" మూవీ టీమ్. సోమవారం నుంచి ఈ సినిమాను థియేటర్స్ లో ఒక టికెట్ పై ఇద్దరు ప్రేక్షకులు చూసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు సెబాస్టియన్ మాట్లాడుతూ మా "నరకాసుర" సినిమాను పెద్ద హిట్ చేసిన ఆడియెన్స్ కు థ్యాంక్స్ చెబుతున్నాం. సినిమా చూసిన వాళ్ల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. మీడియా రివ్యూస్ చాలా పాజిటివ్ గా ఉన్నాయి. కొందరు పర్సనల్ గా నాకు సినిమా ఆకట్టుకుందని మెసేజ్ లు పంపుతున్నారు. సినిమా బాగుందని చెప్పడమే కాదు మ్యూజిక్, సినిమాటోగ్రఫీ, యాక్టర్స్ పర్ ఫార్మెన్స్, ఫైట్స్..ఇలా ప్రతి క్రాఫ్ట్ వర్క్ బాగుందని ప్రశంసలు వస్తున్నాయి. ట్రాన్స్ జెండర్స్ ను చిన్న చూపు చూడకూడదు మనుషులంతా ఒక్కటే అని మేము ఇచ్చిన సందేశం ప్రేక్షకులకు రీచ్ అవుతోంది. ఇది మరింత మంది ప్రేక్షకులకు చేరేలా వచ్చే సోమవారం నుంచి గురువారం వరకు ప్రతి థియేటర్ లో ఒక్కో టికెట్ పై ఇద్దరు ప్రేక్షకులు సినిమా చూడొచ్చు. రక్షిత్ పర్ ఫార్మెన్స్ ఇంప్రెసివ్ గా ఉందంటున్నారు. ఈ మూవీ జర్నీలో నాకు సపోర్ట్ చేసిన మా ప్రొడ్యూసర్, ఇతర టీమ్ మెంబర్స్ అందరికీ థ్యాంక్స్. అన్నారు. నిర్మాత డాక్టర్ అజ్జా శ్రీనివాస్ మాట్లాడుతూ "నరకాసుర" మూవీతో మా బ్యానర్ సుముఖ క్రియేషన్స్ కు మంచి పేరొచ్చింది. సినిమా చూసిన వాళ్లంతా మంచి మూవీ చేశారంటూ ప్రశంసిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ బాగున్నాయని అంటున్నారు. విదేశాల నుంచి మా ఫ్రెండ్స్ ఫోన్ చేసి అప్రిషియేట్ చేస్తున్నారు. రక్షిత్ తో పాటు హీరోయిన్స్, ఇతర కీ ఆర్టిస్టుల పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుందని అభినందిస్తున్నారు. "నరకాసుర" చూడని వాళ్లు థియేటర్స్ కు వెళ్లండి, ఈ సినిమాలోని మంచి మెసేజ్ ను ఇతరులకు చెప్పండి. మా సంస్థలో గుర్తుండిపోయే సినిమా చేసిన డైరెక్టర్ సెబాస్టియన్ గారికి థ్యాంక్స్. అన్నారు.